తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




శనివారం జనవరి 10, 2026 | సంపుటి :03 | సంచిక :190 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# జల వివాదాలు
## మనమే పరిష్కరించుకుందాం



### చంద్రబాబుకు రేవంత్ విజ్ఞప్తి

- రాజకీయాలకు అతీతంగా: నీళ్ల సమస్యను రాజకీయ కోణంలో కాకుండా, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.
- కోర్టుల కంటే చర్చలే ముఖ్యం: సమస్యలను కోర్టుల ద్వారా కాకుండా, సామరస్యంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్నది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.
- నీళ్లే ప్రాధాన్యత: "తెలంగాణకు పంచాయితీలు (వివాదాలు) వద్దు.. నీళ్లే కావాలి" అని తన ప్రాధాన్యతను చాటారు.



## కర్నూలు బస్సు ప్రమాదం తరహాలో.. రాయచోటిలో మరో దుర్ఘటన



రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని గాలివీడు రింగ్‌రోడ్డు కూడలిలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదనపల్లి నుంచి కడపవైపు వెళుతున్న కంటైనర్ వాహనం ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కంటైనర్ ముందు భాగంలో ద్విచక్ర వాహనం ఇరుక్కు పోయి.. 20 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లింది. ద్విచక్ర వాహనం పెట్రోల్ ట్యాంక్ పగిలి కంటైనర్ వాహనానికి మంటలు అంటుకున్నాయి. ద్విచక్ర వాహనంపై వెళుతున్న శ్రీనివాసులు (48) అక్కడికక్కడే మృతి చెందారు.

పేజి 2లో

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.14 కోట్ల విలువైన గంజాయి పట్టివేత



హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేపట్టగా.. ఖతార్ నుంచి వచ్చిన విమానంలో 14 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని పట్టుకున్నారు. దీని విలువ రూ.14కోట్లు ఉంటుందని అంచనా. గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఏరివేస్తా:
### పవన్‌కల్యాణ్


2లో

- ఏరివేస్తా: పిఠాపురంలో కావాలని గొడవలు సృష్టించి, అశాంతిని రేపాలని చూసే వారిని ఇక్కడే ఉండి ఏరివేస్తానని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.
- శాంతిభద్రతలు: తనను లేదా పార్టీని తిట్టినా భరిస్తానని, కానీ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారిని మాత్రం క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌గా వ్యవహరిస్తోంది:


2లో

- కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌గా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు.

## డాక్టర్ సుధాకర్ కుమారుడికి ఉద్యోగం..
### కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం: అనిత



- గతంలో సహకార శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ సుధాకర్ కుమారుడు లలిత్ ప్రసాద్ కు పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.
- ఆయనను గ్రూప్-2 కేడర్ కింద రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహసీల్దార్‌గా నియమిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

## ఐదో రోజూ నష్టాలే..
### 25,700 దిగువకు నిఫ్టీ


2లో

## 7.83 లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనం..



### 44లక్షల లడ్డూల విక్రయం: తితిదే ఛైర్మన్

తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పరిధిలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమష్టి కృషితోనే వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతం చేశామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. వైకుంఠద్వార దర్శనాలు విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా తిరుమలలో అత్యంత వైభవంగా వైకుంఠద్వార దర్శనాలు నిర్వహించినట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో 7.83 లక్షల మంది భక్తులు వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా తితిదే కల్పించిన ఏర్పాట్లపై 93 శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారని వెల్లడించారు. ఈ మేరకు తిరుమలలో తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఎస్పీ సుబ్బరాయుడు, తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణతో కలిసి బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడారు.

పేజి 2లో

## నేనున్నా.. కష్టపడి బాగా చదువుకోండి..



నవీన్, అజయ్‌లకు చెక్కు అందజేస్తున్న కేసీఆర్

'ఎలాంటి ఆపద వచ్చినా అండగా నేనుంటా. కష్టపడి బాగా చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలి బిడ్డా..' అంటూ మాజీ సీఎం కేసీఆర్ నిరుపేద విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో ఇటీవల జరిగిన విద్యుత్తు ప్రమాదంలో సత్తయ్య అనే రైతు మృతి చెందారు. ఆయన కుమారుడు నవీన్ బీటెక్ చదువుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో చదువు ఆపేసే పరిస్థితి వచ్చింది. ఇదే గ్రామానికి చెందిన మరో నిరుపేద రైతు పెద్దోళ్ల సాయిలు కొన్నేళ్ల కిందట మృతి చెందారు. ఆయన కుమారుడు అజయ్ ఇంజినీరింగ్ విద్యార్థి.

పేజి 2లో

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శనివారం జనవరి 10, 2026

# సంపాదకీయం

## దేశానికి అవసరమైన మందు సార్వజనీన ఆరోగ్య సంరక్షణ

కొత్త సంవత్సరం రాకతో మనలో కొత్త ఆశలు మోసులెత్తుతాయి. మెరుగైన భవిష్యత్తు ఉంటుందన్న ఆకాంక్షలు, మన చుట్టూ ఉన్న ప్రపంచంలో మెరుగైన జీవితాలు సాధ్యపడతాయన్న ఆశలు కలుగుతాయి. నూతన సంవత్సరం సందర్భంగా ఎంతో ఆశావహంగా గడుపుదామనుకుంటాంగానీ మన చుట్టూ నిరాశాజనకమైన వాతావరణం అలముకుని ఉంది. ప్రపంచ పర్యావరణంలో ప్రతికూల మార్పులు, సాయుధ ఘర్షణలు, వాణిజ్య యుద్ధాలు, పొంచి ఉన్న అంటువ్యాధులు, తీవ్రతరమవుతున్న ఆర్థిక అసమానతలు, సంకుచిత దేశభక్తి మాటున చెలరేగుతున్న విద్వేషపు జాతి హననాలు, వర్ణ వివక్ష వంటి అనేక సమస్యలు, సంక్షభాల నడుమ కూడా మన చుట్టూ ఉన్న ప్రపంచం శాంతి, సౌభాగ్యాలతో విలసిల్లుతుందన్న ఆశాభావం జనాల్లో నెలకొని ఉన్నది.

ఆయురారోగ్యాలతో వర్థిల్లమని మనం దీవిస్తుంటాం. అయితే మన ఆరోగ్య రంగం పరిస్థితి ఎలా ఉంది? ప్రభుత్వ వైద్య సేవలు ఏ మేరకు ఆశాజనకంగా ఉన్నాయి. అన్న ప్రశ్న అదే రంగంలో పనిచేస్తున్న నాకు ఎదురవుతుంది.

కెనడా లోని అల్‌బెర్టా రాష్ట్రంలోని ఓ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ వైద్యం కోసం వచ్చి 8 గంటలు వేచి చివరికి ప్రాణాలు కోల్పోయిన 44 ఏళ్ళ భారతీయ మూలాలు కలిగిన వ్యక్తి విషాద కథనం మనం విన్నాం. మన దేశంలోనూ అలాంటి పరిస్థితులే నెలకొని ఉన్నాయి. వైద్యుడు అందుబాటులోకి వచ్చే లోపే ప్రాణాలు కోల్పోతున్న పేషెంట్ల సంఖ్య తక్కువేమీ కాదు.

ఇక డబ్బుగల వారికి జబ్బు చేసినా ప్రైవేటు ఆసుపత్రులలో ఎంత ఖర్చు చేసయినా తగిన వైద్యం పొందగలుగుతున్నారు. ఈ మధ్యనే ఒక బడా కార్పొరేట్ ఆసుపత్రి తన ఆదాయం ప్రతి రోగికి తలసరిన 9 శాతం పెరిగి సుమారు లక్ష డెబ్భై వేల రూపాయలకు పైగా గిట్టుబాటు అవుతున్నదని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంలో రెండవ త్రైమాసిక ఆర్జన వివరాలు ఆ కార్పొరేట్ ఆసుపత్రిలో పెట్టుబడులు పెట్టిన వాటాదారులకు వీనుల విందుగా ఉండి ఉంటాయిగానీ మనకు తీవ్ర ఆందోళన కలిగిస్తాయి.

ప్రజారోగ్య సంరక్షణ పట్ల నాకు ఉన్న అనురక్తి దృష్ట్యాౌప్రభుత్వం సార్వజనీన ప్రజారోగ్య సంరక్షణ కోసం కేవలం మాటలకే పరిమితమైతే సరిపోదనిపిస్తుంది. ఈ విశాల భూభాగంలో నివసించే ప్రతి పౌరుడికీ కావాల్సిన సకల వైద్య సేవలు సులువుగా అందుబాటులోకి తీసుకు రావడానికి ప్రభుత్వం సుధృడమైన కృషి చేపట్టాలి.

ఆరోగ్యవంతమైన జనాభా దేశానికి ఎనలేని పెట్టుబడి అని ప్రభుత్వం గ్రహించాలి. అంతేగాక ఆరోగ్యాన్ని మానవ హక్కుగా పరిగణించాలి. ఆ హక్కును పరిపుష్టం చేసే నైతిక లక్ష్యంతో, భౌగోళిక, ఆర్థిక అడ్డంకులను అధిగమించి పౌరులందరికీ సార్వజనీన వైద్య సౌకర్యం కల్పించేలా ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించాలి. ప్రభుత్వం కల్పించాల్సిన ఆరోగ్య సేవలు విస్తృతంగా ఉండాలి. రోగ నివారణ, రోగ నిర్థారణ, తగిన సమయంలో తగిన వైద్యం అందేలా చూడడం, అవసరమైన మేరకు ఆసుపత్రిలో సంరక్షణ కల్పించడం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం గురించి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యడం వంటి అంశాలన్నీ నెరవేర్చాలి.

కఠోర వాస్తవాలు

క్రియాశీల, సమత్వ, సహానుభూతితో కూడినౌఆర్థికంగా అందరికీ మెరుగైనౌఆరోగ్య వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చెయ్యడం మౌలికమైన అవసరమని గుర్తించాలి. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆర్థికంగా, మానవ వనరుల పరంగా అత్యంత పటిష్టంగా ఇంటింటికీ వైద్య సేవలు, అందించేంత శక్తివంతంగా ఉండాలి. వీటిని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలుగా, విశాల వేదికగా మలచడం ద్వారా అనేకానేక మానవాభివృద్ధి కార్యక్రమాలకు వీటినే మందుపీఠిన ఉండేలా రూపొందించవచ్చు.

అయితే ప్రాథమిక ఆరోగ్య సేవలు విడిగా మనజాలవు. కొంత మందికి మరింత మెరుగైన వైద్యం అవసరం పడుతుంది. తీవ్రమైన, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు తగిన వైద్యం అందించేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుబంధంగా సెకండరీ లేదా ప్రాంతీయ వైద్య సేవలు కూడా అందుబాటులోకి తీసుకురావాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 'రిఫరల్' కేంద్రాలుగా పని చెయ్యాలి. అవసరమైన వారికి మెరుగైన, అధునాతన వైద్య సేవలు అందేలా చూడడంతో పాటు ఆసుపత్రి నుండి తిరిగి ఇంటికి వచ్చేశాక కూడా వైద్య పర్యవేక్షణ కొనసాగేలా చూడాలి. ఇదీ ఆదర్శవంతమైన ఆరోగ్య వ్యవస్థ నమూనా. కాని ప్రస్తుతం మన ఆరోగ్య వ్యవస్థ ఈ నమూనాకు అత్యంత దూరంలో ఉందనేది కఠోర వాస్తవం.

మన దేశంలో గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య సేవలు అస్తుబిస్తుగా ఉన్నాయి. గిరిజన గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవల అందుబాటు చాలా బలహీనంగా ఉన్నది. ఇక 'జాతీయ ఆరోగ్య కార్యక్రమం'లో తమ స్థానం ఏమిటో తెలియని అయోమయ స్థితిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఈ నేషనల్ హెల్త్ మిషన్‌కు కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులలో కోతలు పడుతున్నకొద్దీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ డోలాయమాన పరిస్థితులను ఎదుర్కొంటున్నది.

గత డిసెంబర్‌లో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి ప్రతి 2000 మంది జనాభాకు 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' నెలకొల్పుతామంటూ చేసిన ప్రకటన మూలంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బలోపేతం అవుతాయనే ఆశ చిగురించే అవకాశముంది. వివిధ రాష్ట్రాలలో ఇప్పటికే ఈ ఆరోగ్య మందిరాలను నెలకొల్పారుగానీ సెకండరీ/ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాలతో వీటిని పూర్తి స్థాయిలో అనుసంధానం చెయ్యలేదు. అలాగే 'రిఫరల్ వ్యవస్థ కూడా చాలా బలహీనంగా ఉన్నది. ఇక ప్రభుత్వ ప్రాయోజిత హెల్త్ ఇన్సూరెన్స్ పథకం 'ప్రధానమంత్రి జన ఆయుష్ యోజన' (పిఎం.జె.ఎ.వై) ఆసుపత్రిలో 'ఇన్-పేషెంట్' ఖర్చులకు పూచీ పడుతుంది కానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యసేవల ఖర్చులను

## 7.83లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనం.. 44లక్షల లడ్డూల విక్రయం: తితిదే ఛైర్మన్

మొదటి పేజీ తరువాయి

"2023లో 6.47 లక్షల మంది, 2024లో 6.83 లక్షల మంది భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. గతేడాదితో పోల్చితే ఈసారి లక్ష మంది భక్తులు అధికంగా దర్శనం చేసుకున్నారు. 10 రోజుల్లో రూ.41 కోట్లు హుండీ ఆదాయం సమకూరింది. 44 లక్షల లడ్డూలు విక్రయించారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది 10 లక్షల లడ్డూలు అదనంగా విక్రయించాం. గతేడాది కంటే 27 శాతం అదనంగా భక్తులకు అన్నప్రసాదాలు అందించగలిగాం. 50టన్నుల సంప్రదాయ పుష్పాలు, 10 టన్నుల పండ్లు, 4 టన్నుల కట్ ఫ్లవర్స్‌తో అలంకరణలు అద్భుతంగా చేశాం. కల్యాణకట్ట సేవలు, పారిశుద్ధ్యం, వైద్య సేవల ఏర్పాట్లు భక్తులకు ఎంతో ఉపయోగపడ్డాయి. ప్రణాళిక ప్రకారం క్యూలైన్ల వద్ద మార్పులు చేయడం ద్వారా అంచనా కంటే అధిక సంఖ్యలో భక్తుల వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకున్నారు" అని బీఆర్ నాయుడు తెలిపారు.

శ్రీవాణి ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్‌కు విశేష స్పందన..

శ్రీవాణి ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్‌కు భక్తుల నుంచి విశేష ఆదరణ వస్తోందని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమలలో ఆఫ్‌లైన్‌లో జారీ చేసే 800 శ్రీవాణి దర్శన టికెట్లను ఇవాళ్టి నుంచి ప్రయోగాత్మకంగా ఆన్‌లైన్ విధానంలో జారీ చేయాలని తితిదే నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇవాళ ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో శ్రీవాణి దర్శన కోటా టికెట్లను తితిదే విడుదల చేసింది. కోటా విడుదల చేసిన 7 నిమిషాల్లోనే 800 టిక్కెట్లు బుకింగ్ చేసుకున్నారు. టికెట్లు పొందిన భక్తులకు ఇవాళ సాయంత్రం 4 గంటలకు శ్రీవారి దర్శనం కల్పించనున్నారు. తిరుపతి ఎయిర్‌పోర్టులో యథవిధిగా ఆఫ్‌లైన్ కరెంట్ బుకింగ్ విధానం (రోజుకు 200 శ్రీవాణి టికెట్లు) కొనసాగుతుందని తితిదే తెలిపింది.

## డాక్టర్ సుధాకర్ కుమారుడికి ఉద్యోగం..

మొదటి పేజీ తరువాయి

అమరావతి: వైకాపా ప్రభుత్వ హయాంలో వేధింపులతో మృతిచెందిన డాక్టర్ సుధాకర్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు హోంమంత్రి అనిత ధన్యవాదాలు తెలిపారు. సహకార శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సుధాకర్ కుమారుడు లలిత్‌ప్రసాద్‌కు ఉద్యోగ హోదా పెంచి గ్రూప్-2 సేవల కింద రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహసీల్దారుగా నియమించింది. ఈ నేపథ్యంలో అనిత స్పందించారు.

మాస్క్ అడిగినందుకు జగన్ ప్రభుత్వం ఆనాడు సుధాకర్‌ను ఎంతలా చిత్రహింసలకు గురిచేసిందో ప్రజలంతా చూశారని అనిత అన్నారు. ఆయనతో పాటు ఆ కుటుంబం పడిన మానసిక వేదనను ప్రత్యక్షంగా చూశానని గుర్తుచేశారు. జగన్ దురహంకారానికి బలైన సుధాకర్‌ను తిరిగి తీసుకురాలేమని.. ఆయన కుమారుడికి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించడం దళితుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు బాధ్యత తీసుకుని సుధాకర్ కుటుంబానికి న్యాయం చేశారన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌గా వ్యవహరిస్తోంది:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌గా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఉర్దూ వర్సిటీ భూములకు సంబంధించి ప్రభుత్వ నోటీసుల నేపథ్యంలో నందినగర్‌లో విద్యార్థులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు.

"ప్రభుత్వం భూములు లాక్కోవడం ఇదే మొదటిసారి కాదు. జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నుంచి 100 ఎకరాలు తీసుకున్నారు. విద్యార్థులు పోరాడినా ఆందోళనను అణచివేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోనూ ఇదే విధమైన భూదందా చేశారు. అక్కడ 400 ఎకరాలు తీసుకునేందుకు యత్నించారు. సుప్రీంకోర్టు సీజే సుమోటోగా తీసుకుని ఆదేశాలు ఇచ్చేవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు"అని కేటీఆర్ అన్నారు.

## నేనున్నా.. కష్టపడి బాగా చదువుకోండి..

మొదటి పేజీ తరువాయి

వీరి దీన పరిస్థితి తెలుసుకున్న కేసీఆర్ పిలిపించి మాట్లాడారు. ఆ విద్యార్థులు, తల్లులు గురువారం ఎర్రవల్లి వ్యవసాయ క్షత్రానికి రాగా చెక్కులను అందజేశారు. ఉన్నత చదువులకయ్యే ఖర్చంతా భరిస్తానని భరోసా ఇచ్చారు.

## ఐదో రోజూ నష్టాలే.. 25,700 దిగువకు నిఫ్టీ

మొదటి పేజీ తరువాయి



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదో రోజూ నష్టాల్లోనే ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఎఫ్ఐఐల అమ్మకాలు ప్రభావం చూపాయి. ముఖ్యంగా రియల్టీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆటో స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 600 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 25,700 దిగువకు చేరింది. గడిచిన ఐదు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 2,200 పాయింట్లకు పైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లపై ఆ దేశ సుప్రీంకోర్టు నేటి (శుక్రవారం) రాత్రి తీర్పు వెలువరించనుంది. ఒకవేళ ఆయనకు వ్యతిరేకంగా తీర్పు వస్తే మన మార్కెట్లకు ఊరట కలుగుతుంది. అనుకూలంగా తీర్పు వస్తే ఆయా దేశాలపై మరిన్ని టారిఫ్‌లు విధించేందుకు ఊతం ఇచ్చినట్లు అవుతుంది. ఇది మార్కెట్లకు ప్రతికూల అంశం. ఈ నేపథ్యంలో ఈ వారాంతంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. సెన్సెక్స్ ఈ రోజు ఉదయం 84,022.09 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,180.96) నష్టాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపు లాభాల్లో కదలాడిన సూచీ.. తర్వాత నష్టాల్లోకి జారుకుంది. మధ్యాహ్నం తర్వాత మరింత అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. ఇంట్రాడేలో 83,402.28 వద్ద కనిష్ఠాలను తాకిన సూచీ.. చివరకు 604.72 పాయింట్ల నష్టంతో 83,576.24 వద్ద ముగిసింది. నిఫ్టీ 193.55 పాయింట్ల నష్టంతో 25,683.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.16గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ప్రధానంగా ఎన్టీపీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ పోర్ట్స్, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా షేర్లు నష్టపోయాయి. ఏషియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బీఈఎల్, రిలయన్స్, ఎటెర్నల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62.12 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,471 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఏరివేస్తా:

మొదటి పేజీ తరువాయి



పిఠాపురం: పిఠాపురంలో ఏ చిన్న సంఘటన జరిగినా వైరల్ చేస్తున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. పిఠాపురంలో కొబ్బరాకు, తాటాకు పడినా ఏదో జరిగిందని ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. అవాస్తవాలను వైరల్ చేయడం మానుకోవాలని హితవు పలికారు. పిఠాపురంలో నిర్వహించిన 'పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు పలు స్టాళ్లను మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌తో కలిసి ఆయన సందర్శించారు. "పిఠాపురం సంక్రాంతి ఉత్సవాలకు చిరునామా కావాలి. ఈ పండుగ అన్ని మతాలు జరుపుకొనే స్థాయికి ఎదగాలి. తెలంగాణకు ఆంధ్రా ప్రాంత ప్రజల ప్రేమను తీసుకెళ్లాలి. అక్కడి సోదరీమణులను సంక్రాంతికి ఆహ్వానించి.. వారికి గోదావరి జిల్లాల ఆతిథ్యాన్ని రుచి చూపాలి. సంక్రాంతి అంటే కోడిపందేలు, జూదాలు మాత్రమే కాదు. ఈ సరదాలను నేను కాదనడం లేదు.. చేసేవాళ్లు చేసుకోండి. కానీ వాటికే పరిమితం కాకూడదు. పిఠాపురం.. దేశానికి చాలా కీలకమైన శక్తిపీఠం. శ్రీపాద శ్రీవల్లభుడు వెలసిన నేల ఇది. ఇక్కడి నుంచి నేను పోటీ చేయడం భగవంతుడి సంకల్పం. పిఠాపురం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాం. నన్ను బలోపేతం చేస్తే మరింతగా పనిచేస్తా. అధికారం ఉన్నా లేకపోయినా ఆఖరి శ్వాస వరకు ఇక్కడి ప్రజల కోసం పనిచేస్తాను. పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు.. పిఠాపురంలో స్కూల్ పిల్లలు కొట్టుకున్నా అది పెద్ద వార్త అవుతుంది. పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఇక్కడ కూర్చొని ఏరివేస్తాను. గత ప్రభుత్వంలో బూతులు తిట్టడం, కేసులు పెట్టడం చేశారు. పిఠాపురంలో మళ్లీ అలాంటివి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. శాంతి భద్రతల విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. నా మాటలు మెత్తగా.. చేతలు గట్టిగా ఉంటాయి. నన్ను అన్నా.. పార్టీని అన్నా భరిస్తా. ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారిని మాత్రం క్షమించను. సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరం. కూటమి నేతలు పొత్తులను బలహీనం చేసే ప్రయత్నం చేయొద్దు. ప్రజలను ఎలా కాపాడాలి అనే అంశంపై నాకు, చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉంది" అని పవన్ అన్నారు.

## కర్నూలు బస్సు ప్రమాదం తరహాలో.. రాయచోటిలో మరో దుర్ఘటన

మొదటి పేజీ తరువాయి

సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. ఐరన్ లోడ్‌తో వెళుతున్న కంటైనర్ ముందు భాగం పూర్తిగా కాలిపోయింది. ఇటీవల కర్నూలులో జరిగిన బస్సు ప్రమాద ఘటన తరహాలోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు తెలిపారు. మృతి చెందిన శ్రీనివాసులు.. స్వస్థలం రాయచోటి మండలం కంచరపల్లెగా పోలీసులు గుర్తించారు. మృతుడి భార్య ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లింది. ముగ్గురు పిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్న శ్రీనివాసులు దుర్మరణం కుటుంబీకులను విషాదంలోకి నెట్టింది. ప్రమాద ఘటనపై పట్టణ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## జల వివాదాలు

### మనమే పరిష్కరించుకుందాం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు.

"పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా. మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుంది" అని సీఎం హామీ ఇచ్చారు.

ప్రపంచ నగరాలతో పోటీ..

" ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. సుజెన్ మెడికేర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తోంది. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి దేశాలతో తెలంగాణ పోటీపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం మన రాష్ట్రంలో ఉంది. పెద్ద కంపెనీలకు సీఈవోలుగా ఉన్నది మన దేశం వాళ్లే" అని సీఎం అన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శనివారం జనవరి 10, 2026

# నూతన డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ...

**- సాయి హర్ష బిల్డర్స్ అధినేత బలరామ్ యాదవ్**




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
శేర్లింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సాయి హర్ష బిల్డర్స్ అధినేత బలరామ్ యాదవ్ తన నూతన సంవత్సర డైరీలు క్యాలెండర్లు ను శేర్లింగంపల్లి ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో నాగరాజు యాదవ్ రమేష్ యాదవ్ కృష్ణ యాదవ్ యాదిరెడ్డి అవధిష్ నారాయణ హనుమంత రెడ్డి మల్లేష్ యాదవ్ టి వెంకటేష్ ఆంజనేయులు రేపల్లె అశోక్ జైపాల్ రెడ్డి నరసింహారెడ్డి సందీప్ పుండరీకం సన్నీ యాదవ్ వీరన్న పగిడి శివ సత్యనారాయణ తదితరులు పాల్గొనరు.

# బహిరంగ హెచ్చరిక

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి 9:**
జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ విన్నపం నేటి నుండి పది రోజుల వరకు మీ చిన్న పిల్లలను హోండా లేదా బైక్ ముందు కూర్చోబెట్టడం తోసేయకండి గాలిపటాల తీగను నివారించడానికి మీరు మీ బైక్ లేదా స్కూటర్ను కూడా నెమ్మదిగా నడపాలి అలాగే మీ మెడ చుట్టూ వెచ్చని మఫ్లర్ లేదా రుమాలు కట్టుకోండి తద్వారా తాడు మీ మెడను కత్తిరించదు ఆపై సందేశాన్ని మీ బంధువులకు కూడా పంపండి.

# సిక్ సంప్రదాయా ఆచారాల ప్రకారం వడ్డేపల్లికి పగ్డీ తల్వార్ బహుకరణ...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నూతన సంవత్సరం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని సిక్ లిగర్ సమాజానికి చెందిన బచెత్తార్ సింగ్, హరీష్ సింగ్, రాజు సింగ్, మహేందర్ సింగ్, సంజు సింగ్, కరణ్ సింగ్, హారిపాల్ సింగ్ తదితరులు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సిక్ సంప్రదాయా ఆచారాల ప్రకారం పగ్డీ తల్వార్ను బహూకరించి వడ్డేపల్లి రాజేశ్వరరావుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ సిక్ లిగర్ సమాజానికి చెందిన ప్రతి ఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సమాజ ఐక్యత సాంస్కృతిక విలువలు మరింత బలపడాలని ఆకాంక్షంచారు. సమాజ అభివృద్ధికి బిజెపి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

# మకర సంక్రాంతి సందర్భంగా బాలానగర్‌లో ముగ్గుల పోటీలు..

**- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ప్రతి ఏటా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలు ఈ ఏడాది కూడా సంక్రాంతి పండుగ సందర్భంగా అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నెల 11-01-2026 ఆదివారం నాడు బాలానగర్ డివిజన్ పరిధిలోని దుర్గామాత ఆలయం ఎదురు రోడ్డులో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించి బహుమతులు అందుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పోటీలో పాల్గొనే మహిళా సోదరీమణులు ఆదివారం సాయంత్రం 4:00 గంటల వరకు తమ వెంట ముగ్గుల రంగులు తెచ్చేకోవాలని మరియు మీతో పాటు తోడుగా ఒకరిని సహాయంగా పెట్టుకోవచ్చని తెలిపారు. అలాగే ముందస్తుగా పేరు నమోదు చేసుకున్న వారికి మొదటి ప్రాధాన్యతగా బాక్స్ కేటాయించబడుతుందని వెల్లడించారు. పేరు నమోదు చేసుకోవడానికి వినాయక్ నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, లేదా 7386585979,9603132280 నంబర్‌కు కాల్ చేసి వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

# గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం

**- అదే తన జీవిత లక్ష్యం అన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**- వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయ పథకాలకు శ్రీకారం**

గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన జీవిత లక్ష్యమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పాలనలో మూలకిపడిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం పున:ప్రారం భోత్సవం చేశామని తెలిపారు. శుక్రవారం అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో రైతు మేళా కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ప్రకృతి వ్యవసాయ పథకాలను మంత్రులు ప్రారంభించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. దివంగత ఎన్టీఆర్ దీవెనలతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టులో డిస్టిబ్యూట్రరీ కెనాల్స్ డీపీఆర్‌లో లేదని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో కెనాల్స్‌కు నిధులు మంజూరు చేశామని తెలిపారు. 350 మంది రైతులకు రూ.1.07 కోట్లు విలువైన యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయ పథకం ప్రారంభించినట్లు వివరించారు. వ్యవసాయ ఉద్యాన పామాయిల్ సాగుపై శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించామని పేర్కొన్నారు. నాలుగో పంపు హౌస్ నిర్మాణంతో దమ్మపేట, అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు వస్తాయని వెల్లడించారు. ఆయిల్ ఫామ్‌లో అంతర పంటలుగా కోకూ, జాజి, వక్క, మిరియం, సాగుతో రైతులకు అదనపు లాభాలు వస్తాయని తెలిపారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. దేశానికే ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ రంగంలో అగ్ర భాగాన ఉండాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు తమ ప్రభుత్వం పట్టుదలగా ఉందని పేర్కొన్నారు.

# రోడ్డు విస్తరణతో దశాబ్దాల కల నెరవేరుతుంది...



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి వికారాబాద్**
ఎన్నాళ్ళు... కెన్నాళ్ళు... ఎన్నాళ్లకు... రోడ్డు...
దశాబ్దాలుగా రోడ్డు విస్తరణ జరగకపోవడం ఎన్నో ప్రాణాలను బలి తీసుకున్న రోడ్డుకు నేడు మోక్షం లభించింది ఎంతోమంది రక్తపాతం అర్పించిన పాలకులకు కనిపించని రోడ్డు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రహదారికి మోక్షం కల్పించారు. ఇటీవల ఓ ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొని రక్త మొడదంతో చెల్లించిన ముఖ్యమంత్రి రోడ్డు అభివృద్ధికి శ్రీకారం చుట్టారు...
దశాబ్దాలుగా నెలకొన్న సమస్యలు ఒక్కొక్కటిగా తీరుతున్నాయి. ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈక్రమంలోనే రవాణా సౌకర్యాలను మెరుగు పరుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో ప్రతి ఊరికి రోడ్డు

**రవాణా వసతులతోనే అభివృద్ధి: స్పీకర్ వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్**

రవాణా సౌకర్యాలను మెరుగు పరిస్తే గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయి. ఇందుకోసం జాతీయ రహదారులకు పంచాయతీరాజ్, ఆర్అండ్ బీ రోడ్లను అనుసంధానించాలని ప్రభుత్వాన్ని కోరాం. పరిగి -షాద్నగర్, పరిగి - వికారాబాద్ రోడ్లను నాలుగు వరుసలుగా మార్చుతున్నాం. నిర్మాణంలో ఉన్న గడిసింగాపూర్ ,
పరిగి నియోజకవర్గంలో రోడ్లు, భవనాల శాఖ రహదారులు 14 ఉండగా 178 కిలోమీటర్ల దూరం ఉన్నాయి. మొత్తంగా బీటీ ఉండగా అక్కడక్కడా దెబ్బతిన్న వాటికి మరమ్మతు పనులు చేపట్టడంతో పాటు పునరుద్ధరణ పనులు చేపట్టారు.
పరిగి మండలం గడిసింగాపూర్ నుంచి మహబూబ్నగర్ జిల్లా రంగారెడ్డిపల్లి గ్రామాల మధ్య దూరం 26కిలోమీటర్లు. ఇందులో 16కిలోమీటర్ల దూరం వరకు సింగిల్ రోడ్డును రెండు వరుసలుగా మార్చుతున్నారు. ఇందుకోసం సుమారు రూ.80 కోట్లు వెచ్చిస్తున్నారు.
పరిగి నుంచి రంగారెడ్డి జిల్లా షాద్నగర్ మార్గంలో 15కి.మీ, పరిగి నుంచి వికారాబాద్ వరకు 18.2 కి.మీ దూరం ఈ రెండింటికి కలిపి రూ.240 కోట్లు కేటాయించారు. ఈ రోడ్లను నాలుగు వరుసలుగా మార్చుతున్నారు. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి రాకపోకలు మరింత పెరిగేందుకు అవకాశముంది.
పరిగి నియోజకవర్గంలో రోడ్లు, భవనాల శాఖ రహదారులు 14 ఉండగా 178 కిలోమీటర్ల దూరం ఉన్నాయి. మొత్తంగా బీటీ ఉండగా అక్కడక్కడా దెబ్బతిన్న వాటికి మరమ్మతు పనులు చేపట్టడంతో పాటు పునరుద్ధరణ పనులు చేపట్టారు.
పరిగి మండలం గడిసింగాపూర్ నుంచి మహబూబ్నగర్ జిల్లా రంగారెడ్డిపల్లి గ్రామాల మధ్య దూరం 26కిలోమీటర్లు. ఇందులో 16కిలోమీటర్ల దూరం వరకు సింగిల్ రోడ్డును రెండు వరుసలుగా మార్చుతున్నారు. ఇందుకోసం సుమారు రూ.80 కోట్లు వెచ్చిస్తున్నారు.
పరిగి నుంచి రంగారెడ్డి జిల్లా షాద్నగర్ మార్గంలో 15కి.మీ, పరిగి నుంచి వికారాబాద్ వరకు 18.2 కి.మీ దూరం ఈ రెండింటికి కలిపి రూ.240 కోట్లు కేటాయించారు. ఈ రోడ్లను నాలుగు వరుసలుగా మార్చుతున్నారు. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి రాకపోకలు మరింత పెరిగేందుకు అవకాశముంది.
పరిగి నియోజకవర్గంలో రోడ్లు, భవనాల శాఖ రహదారులు 14 ఉండగా 178 కిలోమీటర్ల దూరం ఉన్నాయి. మొత్తంగా బీటీ ఉండగా అక్కడక్కడా దెబ్బతిన్న వాటికి మరమ్మతు పనులు చేపట్టడంతో పాటు పునరుద్ధరణ పనులు చేపట్టారు.
పూడూరు మండలం కంకల్ -కొందర్గు మండలం లాల్పహాడ్ రోడ్డును రూ.20కోట్ల వెచ్చించి రెండు వరుసలుగా మార్చుతున్నారు. దాదాపు 80శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.
పరిగి మండలంలోని ఇబ్రాహీంపూర్ వరకు ఉన్న ఐదు కిలోమీటర్ల రోడ్డు బీటీ దెబ్బతిని అస్తవ్యస్తంగా మారింది. ఇదే మార్గంలో అనేక గిరిజన తండాలున్నాయి. రవాణా వసతి లేకపోవడంతో నిత్యం వేలాది మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈరోడ్డును రూ కోట్ల అంచనా వ్యయంతో మెరుగు పరచనున్నారు.

# అవంతిలో సంక్రాంతి సంబరాలు




**తెలుగు వెలుగు, హైదరాబాద్,జనవరి 09:**
తెలుగువారికి అత్యంత ప్రీతిపాత్రమైన సంక్రాంతి సంబరాలు పండుగకు ముందే ప్రారంభమయ్యాయి. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థల నిర్వాహకులు కళాశాలల్లో సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం బర్కత్పురలోని అవంతి కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. సంప్రదాయ దుస్తుల్లో చూడముచ్చటగా ఉన్న విద్యార్థులు.. అంద మైన రంగవల్లులు, భోగి మంటలు, పొంగలి తయారు, డూడూ బసవన్నల కోలాహలంతో ఆద్యంతం ఆకట్టుకున్నాయి. సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ మనకు ఎంతో ప్రధానమైందని అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి ఎం.శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు. విద్యార్థులు, యువతకు దేశ సంస్కృతిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విశేష ఆచార సంస్కృతులు నెలకొన్న దేశంలో జన్మించినందుకు ప్రతి ఒక్కరూ ఎంతో గర్వపడాలనిచెప్పారు. విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను చాటేందుకు సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. మన పండగల వెనుక ఉండే రహస్యాలు తెలుసుకునేందుకు అందరూ ప్రయత్నించాలన్నారు. భవిష్యత్ తరాలకు మన పండుగల విశిష్టతను తెలియజేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. విదేశీయులు సైతం అనుసరిస్తున్న మన దేశ సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. ఈసందర్భంగా వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఓయు కామర్స్ విభాగం హెచ్ది ప్రొఫెసర్ ప్యాట్రిక్స్, బ్రహ్మకుమారీస్ డాక్టర్ శ్రీలత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ జయప్రద, ప్రొఫెసర్ రాకేష్, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సర పూర్తి అయిన శిలాపలకానికి పుట్టిన రోజు...

- మాజీ కార్పొరేటర్ బొప్పనవతారెడ్డి..
- శుభోదయ కాలనీ లో శిలాపలకానికి కేక్ కట్ చేసి విన్నూత నిరసన....
- 5 సంవత్సరాల కాలం లో శుభోదయ కాలనీ లో ఒక రూపాయి పని కూడా చేయని ప్రజాప్రతినిధులకు ఈ నిరసన అంకిత.....
- శిలాపలకశీ పెట్టి సంవత్సర కాలం పూర్తి అయిన ఒక పని కూడా పూర్తి చేయని వైనం...
- పేరుకే శిలాపలకాలు ..పనులు మాత్రం శుణ్యం...
- ఇలాంటి శిలాపలకాలు ఎన్ని ఉన్నాయో వాటి మీద దృష్టి పెట్టండి..
- శిలాపలకాలు పెట్టి ప్రజలను మభ్య పెట్టకండి.. త్వరగా పనులు పూర్తి చేయండి...
- ముందు పెట్టిన శిలాపలకాల పనులు పూర్తి చేసి మళ్ళీ కొత్త శిలాపలకలు పెట్టండి ఎమ్మెల్యే
- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ శుభోదయ కాలనీ లో ఒక సంవత్సరం కాలం పూర్తి అయిన శిలాపలకానికి కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి వినూత్న నిరసన తెలియచేసిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి. మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ 5 సంవత్సరాల కాలం లో శుభోదయ కాలనీ లో ఒక రూపాయి పని కూడా చేయని ప్రజాప్రతినిధులకు ఈ నిరసన అంకిత అని,శిలాపలకశీ పెట్టి ఈ రోజుకి సంవత్సర కాలం పూర్తి అయిన ఒక పని కూడా పూర్తి చేయని వైనం అని,పేరుకే శిలాపలకాలు ..పనులు మాత్రం శుణ్యం...అని ఎమ్మెల్యే ఇలాంటి శిలాపలకాలు ఎన్ని ఉన్నాయో వాటి మీద దృష్టి పెట్టండి..అని,శిలాపలకాలు పెట్టి ప్రజలను మభ్య పెట్టకండి.. త్వరగా పనులు పూర్తి చేయండి... అని,ముందు పెట్టిన శిలాపలకాల పనులు పూర్తి చేసి మళ్ళీ కొత్త శిలాపలకలు పెట్టండి ఎమ్మెల్యే...అని డిమాండ్ చేయడం జరిగినది.
ఈ కార్యక్రమంలో ఎం.డి సలీం,చందర్ రావు, ప్రమోద్,అనంత రెడ్డి,మల్లేష్,ఎం.డి ఫయస్,శభనా,సునీత తదితరులు పాల్గొన్నారు

# సంస్కృతి సంప్రదాయాలు మన మన జీవన విధానం



**- కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు**
**- సాంప్రదాయ దుస్తులతో విద్యార్థుల ఆటపాటలు**






**తెలుగు వెలుగు: వికారాబాద్, జిల్లా ప్రతినిధి:9,**
వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో సంక్రాంతికి ముందే సందడి నెలకొంది. తాండూరు పట్టణం లోని కృష్ణ వేణి కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం తమ పిల్లలకు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేసేందుకు విద్యార్థిని విద్యార్థులతో పలు కార్యక్రమాలు నిర్వహించింది. హరిదాసుల కథలు, పురాతన కాలంలోమాదిరి పిడకల పొయ్యిపై పరమాన్నం వండండం, పూరి గుడిసెల ప్రభల అలంకరణలు ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల యాజమాన్యం భోగి మంటలు వేసి వాటి ప్రాధాన్యాన్ని చిన్నారులకు వివరించింది. చిన్నారులంతా పట్టు పరికిణీలతో, సాంప్రదాయ వస్త్రధారణతో ఆనందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారుల వేషధారణ డుడు బసవన్న సాంప్రదాయ నృత్యాలు, భోగి మంట చుట్టు చేరి ఆడి పాడారు. సాంప్రదాయంగా రెండెడ్ల బండిపై సవారీలు చిన్నారులను ఆకట్టుకున్నాయి. డూడూ బసవన్న విన్యాసాలు, భవిష్యత్తును వివరించే సోదమ్మ ఇలా ప్రతి అంశాన్ని చిన్నారులకు వివరిస్తూ వారితో పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఇలాంటి కార్యక్రమాలు ఇక ముందు కూడా చేస్తే చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయలపై ఓ అవగాహన ఏర్పడుతుందని చూసిన వారు అభిప్రాయపడ్డారు. మరోవైపు స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్ డైరెక్టర్ సతీష్ లు మాట్లాడుతూ మా పాఠశాల లో చదువుతోపాటు సాంస్కృతిక సాంప్రదాయాలను విద్యార్థులకు వివరించడం కోసమే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందుకు సహకరిస్తున్న విద్యార్థి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# బీవీజీరామ్ జీ బిల్ అందరికి ఆమోదయోగ్యం

**– బీజేపీ జిల్లా, మండల ప్రధాన కార్యదశులు రాయిపల్లి మాధవి, పత్తెపురం ప్రభాకర్ రెడ్డి**




**తెలుగు వెలుగు వికారాబాద్, జనవరి:9,**
భలమైన గ్రామాలుగా అభివృధ్ధి చెందిన నాడే, భారత్ ఆర్థికంగా భల పడినట్లు మోదీ సంకల్ప లక్ష్యం అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయిపల్లి మాధవి, నవాబ్ పెట్ మండలం ప్రధాన కార్యదర్శి పత్తెపురం ప్రభాకర్ రెడ్డి వేరు – వేరు ప్రకటనల్లో శుక్రవారం తెలిపారు.
ఈ మార్పులవల్ల కూలీలకు, రైతులకు ఎక్కువ పని, మెరుగైన వేతనం, గౌరవప్రదమైన జీవనం లభిస్తుందని తెలిపారు.
ఏ నామ్ దార్ నహీ..! కామ్ దార్ హై..!! ఈ బిల్లులో అనూహ్యమైన ప్రయోజకమైన మార్పులు చోటుచేసుకున్నాయి
– పని దినాల పెంపు 125 రోజులు
– కనీస వేతనం రోజుకి 240 రూపాయలు పెంపు.
– రైతులకు లబ్దిదాయకంగా కూలీల కొరతలేకుండా విధివిధానాలు
– స్కిల్ డెవలప్మెంట్
– బయోమెట్రిక్ హాజరు, జియో ట్యాపింగ్ ద్వారా పని జరిగే ప్రదేశం తెలిపే విధానం, జవాబుదారీతనం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిపాదించిన వికసిత్ భారత 2047 లక్ష్యన్ని సాధించే దిశగా ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సంక్షమం పై ఆధారపడే స్థితినుండి స్వావలంబన వైపు నడిపించే విధంగా ఇది రూపుదిద్దు కుంటోంది, ఉపాధి హామీ పథకం పనుల ఎజెండా లో 50% గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు పనులు ఎంపిక చేయాలనీ కేంద్ర సర్కార్, ఈ పథకంలో కొత్తగా అనేక సంస్కరణలు తీసుకువచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెరుగుతుంది. తద్వారా పట్టణానికి వలసలు తగ్గుతాయి, ప్రభుత్వ నిధులను అనుత్పాదకత వైపు అడ్డగోలుగా నీళ్ళలా నిధులను ఖర్చుపెట్టకుండా చేసిన సవరణలతో అనామత్ గాళ్ళకు ఆయాసం వస్తోంది.
ఈ జీవోతో ఎవరికి ఇబ్బంది. ప్రతిపక్షలకు ఎందుకు అంత బాధ అవుతుందని వారు ప్రశ్నిచారు. ఈ ధోరణి వారి అభద్రత భావానికి, అసహనానికి నిదర్శనంగా చెప్పవచ్చని ప్రకటించారు.

# పతంగుల పండుగ ప్రారంభం

**– జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**




**తెలుగు వెలుగు వికారాబాద్, జిల్లా ప్రతినిధి:9,**
జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్ లో కైట్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా విచ్చేసి వివిధ పాఠశాలల వసతి గృహాల విద్యార్థినీ, విద్యార్థులకు గాలిపటాలను అందజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వేడుకలను సంతోషదాయక వాతావరణంలో నిర్వహించు కోవాలని కలెక్టర్ తెలిపారు. గాలిపటాల ఎగురవేతలో జిల్లా కలెక్టర్ స్వయంగా విద్యార్థినీ విద్యార్థులతో పాల్గొన్నారు. బ్లాక్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన ఆర్గానిక్ ఫామ్ లో తయారుచేసిన స్వచ్ఛమైన తేనెను జిల్లా కలెక్టర్ కొనుగోలు చేశారు. కైట్ ఫెస్టివల్ కార్యక్రమంలో జిల్లా వయోజన క్రీడల అధికారి సత్తార్, వివిధ వసతి గృహాల సంక్షమ అధికారుల తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద భారతీయ యువత కు స్ఫూర్తిదాయకం



**– 163వ జయంతి సందర్భంగా వీడిఎఫ్ ఆధ్వర్యంలో సదస్సు**





**తెలుగు వెలుగు వికారాబాద్, జిల్లాప్రతినిధి:9,**
స్వామి వివేకానంద జీవితం భారతదేశలోనీ ప్రజానీకం పాటిస్తున్న సనాతన ధర్మంలో ధాగిఉన్న పరమార్థాన్ని చికాగో సమావేశంలో యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన మహానుభావులు అని విశ్రాంత ఉపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి, నర్సింహా రెడ్డి, జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు కొప్పుల. రాజశేఖర్ రెడ్డి, వీడి ఎఫ్ ఫోరమ్ సమన్వయ కర్త ఎం. ప్రశాంత్ రెడ్డి ల తోపాటు పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలో బాలూరు ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద 163వ జయంతి జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని, వివేకానంద డెవలప్మెంట్ ఫౌండేషన్ సభ్యులు సదస్సు నిర్వహించడం జరిగింది.
వికారాబాద్లోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల నుండి అధికారిక అనుమతి పొందిన అనంతరం, వ్యాసరచన, చిత్రలేఖనం ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఈరోజు సాయంత్రం 4 గంటలకు వికారాబాద్ హైస్కూల్ లో నిర్వహించిన సామూహిక బహుమతుల ప్రదాన కార్యక్రమం లో బహుమతులు అందజేశారు. నాలుగు ప్రభుత్వ పాఠశాలల నుండి ఎంపికైన మొత్తం 36 మంది విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు.
ఈ కార్యక్రమంలో వరలక్ష్మ, గోవర్ధన్ రెడ్డి, మారుతి, నరసింహ రెడ్డి, నర్సింలు, ప్రవీణ్ రెడ్డి, ఆనంద్ కుమార్, నాగేశ్వర రెడ్డి, దేవేందర్ గౌడ్, రాజేందర్ రెడ్డి, బాలగంగాధర్ తిలక్, డి. రాజు, శ్రీకాంత్, వీరన్న, వీరేశం, ఆయూబ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. స్వామి వివేకానంద బోధించిన యువశక్తి, ఆత్మవిశ్వాసం, దేశ నిర్మాణ భావనలను విద్యార్థుల్లో నాటడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపిందని వారు పేర్కొన్నారు.

# ఝురాసంగం లో కుక్కలు మేకల పై దాడీ మేకలు మృతి




**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి :9**
సంగారెడ్డి జిల్లా ఝురాసంగం మండల కేంద్రం లో కుక్కలు దాడీ చేయడం తో మేకలు మృతి చెందాయి. దాడి ని నివారించడానికి వచ్చిన పిల్లలు పై కూడా కుక్కలు దాడీ చేయడానికి వారి పై కి రావడం తో అక్కడ ఉన్న పిల్లలు ఆందోళన చెందారు..దింతో గ్రామస్తులు మాట్లాడుతూ కుక్కలు భారీ నుండి ప్రజల ను రక్షణ కల్పించాలని కోరుతున్నారు గ్రామంలో చెలవిడిగా కుక్కలు సంచరించడంతో చిన్నారి పిల్లలు సైతం పాఠశాలలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని కుక్కల బెడద నుండి రక్షంచాలన్నారు.

# 11న 189వ నగర సంకీర్తన




**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి 9:**
జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 11న ఆదివారం ఉదయం 6–15 గంటలకు పట్టణంలోని మహీంద్రా కాలనీ శ్రీ వెంకటేశ్వరాలయం ప్రాంగణంలో 189వ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు హరేకృష్ణ మూమెంట్ బాధ్యులు ఒక ప్రకటన లో తెలిపారు. హరేకృష్ణ మహామంత్ర జపం, శ్రీల ప్రభుపాదుల వారి ప్రార్థన, శ్రీ కృష్ణ కీర్తనలు, సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యుల ద్వారా సత్సంగ ప్రవచనం, శ్రీ లక్ష్మ నరసింహ హారతి అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని వారు వివరించారు. భక్తులు తమతోపాటు కుటుంబ సభ్యులతో పాల్గొని సంకీర్తన కార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఉస్మానియా మెడికల్ కళాశాలలో హెూం -2026 సదస్సు ప్రారంభం







**తెలుగు వెలుగు, హైదరాబాద్,జనవరి 09:**
యువ ఆర్థోపెడిక్ పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు తమ నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకునేందుకు హెూమ్ – 2026 సదస్సు ఎంతగానో దోహదం చేస్తుందని ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు అన్నారు. శుక్రవారం కోటి మెడికల్ కళాశాల న్యూ అకాడమిక్ బ్లాక్ లో ఉస్మానియా ఆస్పత్రి ఆర్థోపెడిక్ విభాగం హెచ్ ఓ డి, హెూమ్ కన్వీనర్ డాక్టర్ పి ఎల్ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన మూడు రోజుల సదస్సు ను డాక్టర్ రాజారావు, ఉస్మాని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాకేష్ సహాయి, డాక్టర్ బి. రామకృష్ణ, డాక్టర్ తిమ్మారెడ్డి, డాక్టర్ జి వి ఎస్ మూర్తి, డాక్టర్ రామ్ కిషన్, డాక్టర్. ఏ కృష్ణారెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో, డాక్టర్ రాజారావు మాట్లాడుతూ.. పీజీ వైద్యులకు, రోగులకు వైద్య చికిత్సలు అందించడంలో, వారి వ్యాధి నిర్ధారణ పరీక్ష లు, త్వరితగతిన తెలుసుకోవడంతో పాటు, రోగి వెంటనే కోలుకునే విధంగా మెరుగైన చికిత్సలు అందించేందుకు ఈ హెూమ్ సదస్సు ఎంతగానో దోహదం చేస్తుందన్నారు.
గత 24 సంవత్సరాలుగా, ఈ హెూమ్ సదస్సు విజయవంతంగా నిర్వహించుకుంటూ ఎంతోమంది యువ పీజీ వైద్యులను వైద్య చికిత్సలు అందించడంలో వారికి పలు అంశాల పైన అవగాహన కల్పించి సమాజంలో దేశానికి అవసరమయ్యే ఉత్తమ వైద్యులుగా తీర్చిదిద్దుతున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఉస్మాని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాకే సహాయ, మాట్లాడుతూ ఈ హెూమ్ సదస్సు వచ్చే సంవత్సరం సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించుకోబోతుశీడడం తనకు ఎంతగానో ఆనందాన్ని కలిగించిందన్నారు. అనంతరం హెూం కన్వీనర్ డాక్టర్ పి ఎల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈసారి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి యువ పీజీ వైద్యులు 400కు పైగా ఈ హెూం సదస్సుకు హాజరవ్వడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ మూడు రోజులు సదస్సులో వైద్యులకు పలు అంశాల పై సీనియర్, రిటైర్డ్ హెచ్ ఓ డి లు, వైద్య చికిత్స అందించడంలో, సరికొత్త మెలకువలను, నేర్పిస్తారని ఆయన తెలిపారు. ఈసారి సీనియర్ వైద్యులు, గోపీనాథ్ మీనన్, జి సీతారామారావు, ఉదయ్ కుమార్, శివానంద్, నాగ మునింద్రుడు, వంటి వైద్యులు పాల్గొని తమ అనుభవాలను యువ పీజీ వైద్యులకు క్లుప్తంగా వివరిస్తారని డాక్టర్ పి ఎల్ శ్రీనివాస్ తెలిపారు, ఉదయం ప్రారంభమైన ఈ హెూం సదస్సు సాయంత్రం వరకు నిర్విరామంగా కొనసాగింది.

# రేవంత్ రెడ్డి పై కేటీఆర్ నిఖిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనుచిత వ్యాఖ్యలను ఖండించి, క్షమాపణ చెప్పాలని వారుడిమాండ్ చేశారు. ఇలాంటివి కొనసాగితే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాకీర్ షరీఫ్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డి.నిఖిల్ , నరేష్ నాయక్ , మధు , ఇంతియాజ్ , సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ సామ్యూల్, రాకేష్ , తరుణ్, నరేష్, తౌసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు నల్లమిల్లి మూలారెడ్డి విగ్రహం ఆవిష్కరించిన సీఎం

**– పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు**




చంద్రబాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు రాజముద్ర వేసి పాస్ బుక్ లు ఇస్తామని

**తెలుగు వెలుగు తూ గో జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, అనపర్తి/రాయవరం):**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యులు,అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలా రెడ్డి విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు.శు క్రవారం మండపేట నియోజకవర్గం రాయవరం లో పర్యటించిన చంద్రబాబు కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలా రెడ్డి విగ్రహం ఆవిష్కరించి ఆయన చేసిన సేవలను కొనియాడారు.అనంతరం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిఎం హామీ ఇవ్వడం జరిగిందని ఇప్పుడు అది నెరవేర్చామని అన్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతుల సమస్యలు తెలుసుకుని పాస్ బుక్కులు పంపిణీ చేయాలని అదేవిధంగా ఒక్క రూపాయి అవినీతి లేకుండా చూడాలని అధికారులకు సూచించానని ఎమ్మార్వోలు, ఆర్డీవోలు, మిగిలిన సిబ్బంది మనసుపెట్టి పనిచేయాలని సీఎం ఆదేశించారు. భూమికి సంబంధించి 29 అంశాలపై ఫిర్యాదులు వచ్చాయని అన్నిటినీ పరిష్కరిస్తామని సిఎం చంద్రబాబు చెప్పారు. 22–ఏ భూముల పై వచ్చిన సమస్యలన్నిటిని కూడా పరిష్కరిస్తున్నామని సీఎం వెల్లడించారు. రైతుల భూ రికార్డులన్నీ భద్రంగా ఉంటాయని ఎవరైనా భూ కబ్జా చేయాలంటే భయపడేలా చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. ముందుగా కుటుంబ సభ్యులు, బంధువులతో వివాదాలు వద్దని గొడవలు పడి పోస్టులకు వెళితే జీవితకాలం వృధా అవుతుందని సీఎం తెలిపారు. సీఎం చంద్రబాబు ఇంకా పలు విషయాలు ప్రస్తావించారు. రాజముద్రతో వచ్చిన పాస్ బుక్ తీసుకునే ప్రతి రైతుకు గ్రామ సభలోనే అందించాలని సిఎం హుకుం జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అనపర్తి, మండపేట ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వేగుళ్ల జోగేశ్వరరావు, అనపర్తి నియోజకవర్గ టిడిపి యువ నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఇంకా పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దయతో కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి... బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



పెద్దమ్మ తల్లి దయతో కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాల నీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో భారతీయ జనతా పార్టీ నాయకులు భూమండల జీవన్ భక్తిశ్రద్ధలతో తన మొక్కును తీర్చుకొని, కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించారు. తెలంగాణ సంప్రదాయ బద్ధంగా, హిందూ సనాతన విలువలకు ప్రతీకగా ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భూమండల జీవన్ ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రముఖ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సత్సంగం నిర్వహించి, హిందూ సంస్కృతి పరిరక్షణలో బీజేపీ పాత్ర, ప్రజా సమస్యలపై పార్టీ పోరాట దిశ, రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా పనిచేయాలంటూ దిశానిర్దేశం చేశారు.

# రాయచోటి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం మంత్రి నారా లోకేశ్‌తో మండిపల్లి భేటీ

**– అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ**

**తెలుగు వెలుగు అమరావతి,జనవరి 9 :**
రాయచోటి నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని విద్య, ఐటీ, స్కిల్ డెవలప్మెంట్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. రానున్న మూడేళ్లలో రాయచోటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్‌తో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సందర్భంగా రాయచోటి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఇద్దరు మంత్రులు విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ రంగాల్లో రాయచోటికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. రాయచోటిలో విద్యా సంస్థలు, ఐటీ కాలేజీలు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల స్థాపనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల అమలులో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత శాఖల నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు

# హజరత్ మాస్వూక్ ఎ రబ్బానీ 470వ ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



» మాషుకే రబ్బాని దర్గా ఉరుసు షరీఫ్ పోస్టర్ ను ఆవిష్కరించిన పీఠాధిపతి హసీబ్ పాషా





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 9**
హజరత్ సయ్యద్ షా జలాలుద్దీన్ షాహ్ జమాలుల్ బహర్ మాస్వూక్ ఎ రబ్బానీ రహ్మతుల్లాహి అలైహ్ 470వ ఉర్సు షరీఫ్ ఉత్సవాలు ఈ నెల 11, 12, 13 జనవరి 2026 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు సజ్జాదా నషీన్ హజరత్ సయ్యద్ షాహ్ మొహిద్దీన్ అహ్మద్ భక్తియార్ ఖాద్రీ అల్ జిలానీ మాస్వూకి (హసీబ్ పాషా) తెలిపారు. వరంగల్ ఉర్సు జాగీర్‌లోని దర్గా షరీఫ్‌లో ఈ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరగనున్నాయని పేర్కొన్నారు. ఉర్సు కార్యక్రమాల్లో భాగంగా 11, 12, 13 జనవరి తేదీల్లో రాత్రి 12 గంటలకు సందల్ కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే జనవరి 12న బామొఖమ్మం మాస్వూకియా ఉర్సు కరీంబాద్‌లో ప్రధాన ఉర్సు ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాదీ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఉర్సు ఉత్సవాలు, సందల్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని హసీబ్ పాషా కోరారు. మాస్వూక్ ఎ రబ్బానీ దర్గా ఉర్సు ఉత్సవాలు పురాతన కాలం నుంచే కొనసాగుతున్నాయని,సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా జలాలుద్దీన్ అహ్మద్ ఖాద్రీ (ఖలీద్ పాషా) ప్రధాన అతిథిగా హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా ఇబ్రహీం షాహ్ ఖాద్రీ, ఫరూక్ పాషా ఖాద్రీ, జునేద్ పాషా ఖాద్రీ, కామిల్ పాషా సహబ్, మెయిన్ పాషా రిజ్వీ సహబ్ ప్రసంగాలు ఉంటాయని పేర్కొన్నారు. 11 జనవరి రోజున మగ్రిబ్ నమాజ్ అనంతరం భోజన ఏర్పాట్లు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే సందల్ రోజున కూడా అందరికీ లంగర్ భోజనం ఏర్పాటు ఉంటుందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో సయ్యద్ మరూఫ్, సయ్యద్ అంజాద్, సయ్యద్ సుభాన్ బియాబాని, సయ్యద్ హబీబ్ పాషాతో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఐనవోలు జాతరకు పటిష్ట ఏర్పాట్లను పూర్తి చేయాలి

» ఐనవోలు జాతర ఏర్పాట్లను పర్యవేక్షించి, పనుల పురోగతిని అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

» హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 9**
ఐనవోలు జాతరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లను పూర్తిచేసి జాతర విజయవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. హనుమకొండ జిల్లా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఈ నెల 13 నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఆలయం వద్ద చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాదాయ, పంచాయతీ రాజ్, మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, ఇతర శాఖల ఆధ్వర్యంలో ఇప్పటి వరకు చేసిన జాతర ఏర్పాట్లు, వాటి పురోగతి గురించి సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతర ఏర్పాట్లు సంబంధిత శాఖలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ముందుగా ఆలయానికి వచ్చిన జిల్లా కలెక్టర్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారిని కలెక్టర్ దర్శించుకున్నారు. అర్చకులు శేష వస్త్రాలను అందించి ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి కందుల సుధాకర్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మ రమాకాంత్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో నర్మద, ఎస్సై శ్రీనివాస్, ఏఈలు రవికుమార్, సురేష్ కుమార్, ఆలయ ధర్మకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీ డా.కడియం కావ్య





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 9**
గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (జిటిఏ) ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య ఆవిష్కరించారు. ఈ మేరకు హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ కార్యాలయంలో జిటిఏ నాయకులు ఎంపీ డా.కడియం కావ్యని మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణంలో కీలకమని, వారి కృషి వల్లే విద్యార్థులు ఉత్తమ భవిష్యత్తును సాధిస్తున్నారని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సంక్షమానికి అవసరమైన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. జిటిఏ సంఘాలు ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ఉపాధ్యాయుల సంక్షమానికి పాటుపడుతూ ఐక్యతతో ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమని ప్రశంసించారు. విద్యా రంగ అభివృద్ధికి ఉపాధ్యాయులు నిరంతరం అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిటిఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాష్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు పూస నరేంద్ర స్వామి, ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి, దొనికెన శ్రీకాంత్, ఆకోజు కిరణ్, కోశాధికారి బిల్లా కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి బజ్జురి గంగాధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి దొంతి రఘు, ఖిలా వరంగల్ మరియు వరంగల్ బాధ్యులు గుడిమల్ల వెంకటేశ్వర్లు, భారత అశోక్, పోతుగంటి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 9**
హనుమకొండ బాల సముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజల ఆరోగ్యం విషయంలో అత్యంత బాధ్యత వ్యవహరిస్తూ.. అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని వారన్నారు. సహాయం కోసం వచ్చిన ప్రతి అర్హుడికి సీఎం సహాయ నిధి ఎలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 81 మంది లబ్ధిదారులకు రూ.25,86,500 విలువైన చెక్కులను అందజేశామన్నారు. అదే విధంగా కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో వరంగల్ పశ్చిమ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తూ.. అభివృద్ధి ప్రధాతగా నిలిచారన్నారు. ఒక నెలకు దాదాపుగా 150 మందికి సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ / షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మ చెక్కులను తన సొంత పనిగా పెట్టుకొని ముఖ్యమంత్రి పై ఒత్తిడి తెచ్చి మరి చెక్కులను తీసుకువస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు. సీఎం సహాయ నిధి పేద ప్రజల పట్ల వరం లాంటిదని, అంతేకాకుండా యుద్ధ ప్రాతిక మీద కూడా ఎల్ఓసి కాపీలను అందజేస్తూ.. ట్రీట్మెంట్ సత్వరమే అంతే విధంగా మేమున్నామంటూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రజల పక్షన నిలుస్తూ.. వారికి అండగా నిలుస్తూ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, నాయకులు పోతుల శ్రీమన్నారాయణ, వేముల శ్రీనివాస్, అబూబకర్, సురేందర్ పాటు మామిండ్ల రాజు, మానస, ప్రసాద్, చీకటి ఆనంద్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిమాచల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## – లోయలో పడ్డ ప్రైవేట్ బస్సు..8మంది దుర్మరణం

**తెలుగు వెలుగు సిమ్లా,జనవరి9:**
హిమాచల్ ప్రదేశ్ లోని సిర్మౌర్ జిల్లాలో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేటు బస్సు లోయలో పడి 8 మంది ప్రయాణికులు మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కుప్వి నుంచి సిమ్లాకు బస్సు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 30 నుంచి 35 మంది ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం హరిపుర్ధార్ ఏరియాలోని ఇరుకైన రహదారిపై వెళ్తుండగా బస్సు అదుపుతప్పి లోయలో పడింది. సహాయక కార్యక్రమాలు చేపట్టినట్లు సిర్మౌర్ ఎస్పీ నిశ్చింత్ సింగ్ నెగి తెలిపారు. తొలుత ప్రమాద స్థలికి చేరుకున్న స్థానికులు అత్యవసర సహాయక బృందాలు అక్కడికి చేరుకోకముందే సహాయక చర్యలు చేపట్టారు. పలువురు క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించారు. మరికొందరికి సీరియస్‌గా ఉండటంతో హాయర్ మెడికల్ సెంటర్లకు తరలిస్తున్నట్లు నిశ్చింత్ సింగ్ చెప్పారు. కాగా, ఈ ఘటనపై ముఖ్యమంత్రి సుఖేందర్ సింగ్ సుఖు విచారం వ్యక్తం చేశారు. బాధితులకు అన్ని రకాలుగా సహాయం అందించాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

# ఉస్మానియా మెడికల్ కళాశాలలో హెూం -2026 సదస్సు ప్రారంభం





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 9**
యువ ఆర్థోపెడిక్ పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు తమ నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకునేందుకు హెూమ్ -2026 సదస్సు ఎంతగానో దోహదం చేస్తుందని ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు అన్నారు. శుక్రవారం కోటి మెడికల్ కళాశాల న్యూ అకాడమిక్ బ్లాక్ లో ఉస్మానియా ఆస్పత్రి ఆర్థోపెడిక్ విభాగం హెచ్ ఓ డి, హెూమ్ కన్వీనర్ డాక్టర్ పి ఎల్ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన మూడు రోజుల సదస్సు ను డాక్టర్ రాజారావు, ఉస్మాని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాకేష్ సహాయి, డాక్టర్ బి. రామకృష్ణ, డాక్టర్ తిమ్మారెడ్డి, డాక్టర్ జి వి ఎస్ మూర్తి, డాక్టర్ రామ్ కిషన్, డాక్టర్. ఏ కృష్ణారెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో, డాక్టర్ రాజారావు మాట్లాడుతూ.. పీజీ వైద్యులకు, రోగులకు వైద్య చికిత్సలు అందించడంలో, వారి వ్యాధి నిర్ధారణ పరీక్ష లు, త్వరితగతిన తెలుసుకోవడంతో పాటు, రోగి వెంటనే కోలుకునే విధంగా మెరుగైన చికిత్సలు అందించేందుకు ఈ హెూమ్ సదస్సు ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. గత 24 సంవత్సరాలుగా, ఈ హెూమ్ సదస్సు విజయవంతంగా నిర్వహించుకుంటూ ఎంతోమంది యువ పీజీ వైద్యులను వైద్య చికిత్సలు అందించడంలో వారికి పలు అంశాల పైన అవగాహన కల్పించి సమాజంలో దేశానికి అవసరమయ్యే ఉత్తమ వైద్యులుగా తీర్చిదిద్దుతున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఉస్మాని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాకే సహాయ, మాట్లాడుతూ ఈ హెూమ్ సదస్సు వచ్చే సంవత్సరం సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించుకోబోతుశీడడం తనకు ఎంతగానో ఆనందాన్ని కలిగించిందన్నారు. అనంతరం హెూం కన్వీనర్ డాక్టర్ పి ఎల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈసారి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి యువ పీజీ వైద్యులు 400కు పైగా ఈ హెూం సదస్సుకు హాజరవ్వడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ మూడు రోజులు సదస్సులో వైద్యులకు పలు అంశాల పై సీనియర్, రిటైర్డ్ హెచ్ ఓ డి లు, వైద్య చికిత్స అందించడంలో, సరికొత్త మెలకువలను, నేర్పిస్తారని ఆయన తెలిపారు. ఈసారి సీనియర్ వైద్యులు, గోపీనాథ్ మీనన్, జి సీతారామారావు, ఉదయ్ కుమార్, శివానంద్, నాగ మునింద్రుడు, వంటి వైద్యులు పాల్గొని తమ అనుభవాలను యువ పీజీ వైద్యులకు క్లుప్తంగా వివరిస్తారని డాక్టర్ పి ఎల్ శ్రీనివాస్ తెలిపారు, ఉదయం ప్రారంభమైన ఈ హెూం సదస్సు సాయంత్రం వరకు నిర్విరామంగా కొనసాగింది.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న పార్లమెంట్ సభ్యులు బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 9**
వరంగల్ జిల్లాలో పర్యటించిన పార్లమెంట్ సభ్యులు బీసీ సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య శుక్రవారం ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎంపీ ఆర్ కృష్ణయ్యకి ఆశీర్వాద ఇచ్చే తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు శ్యామ్ ,శివ, రాజ్ కుమార్, పలువురు బీసీ నేతలు బిసి ఉద్యోగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిట్ వేదికగా స్ట్రక్చరల్ బయోఫిజిక్స్‌లో ఆధునిక ధోరణులపై జాతీయ సదస్సు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 9**



వరంగల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లోని బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో "స్ట్రక్చరల్ బయోఫిజిక్స్‌లో అభివృద్ధి చెందుతున్న ధోరణులు" అనే జాతీయ సదస్సును జనవరి 9 నుంచి 11 వరకు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ శాఖ, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ వారి ప్రాయోజకత్వం అందిస్తున్నాయని నిట్ పిఆర్ఓ తెలిపారు. వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ఆధ్వర్యంలో ఘనంగా సదస్సు ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి బయోటెక్నాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ బి. రామ రాజు అధ్యక్షత వహించగా, ప్రొఫెసర్ సౌమ్య లిప్సా రాథ్, ప్రొఫెసర్ త్యాగేశ్వర్ చంద్రన్ సదస్సు నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ సదస్సును సీఎస్ఐఆర్ మాజీ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ శేఖర్ సి. మందే అధికారికంగా ప్రారంభించగా, సీసీఎంబీ హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ రాజన్ శంకరనారాయణన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. "నిర్మాణం, గతి, కార్యాచరణ సమన్వయం" అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహించబడుతున్న ఈ సదస్సులో ఇంటిగ్రేటివ్ స్ట్రక్చరల్ బయాలజీ, కృత్రిమ మేధస్సు ఆధారిత పద్ధతులు, ఔషధ అన్వేషణ, స్ట్రక్చరల్ బయోఇన్ఫర్మాటిక్స్ రంగాలలో తాజా పరిశోధన ధోరణులపై విస్తృత చర్చ జరుగుతోంది. దేశంలోని ప్రముఖ విద్యా, పరిశోధనా సంస్థలకు చెందిన ఖ్యాతిగాంచిన శాస్త్రవేత్తలు కీనోట్, ఆహ్వానిత ఉపన్యాసాలు అందిస్తున్నారు. ఈ సదస్సు పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులకు స్ట్రక్చరల్ బయోఫిజిక్స్‌లో వెలుగులోకి వస్తున్న ఆధునిక ధోరణులను అవగాహన చేసుకునేందుకు విలువైన వేదికగా నిలుస్తూ, అంతర శాఖ పరిశోధనలను ప్రోత్సహించడంలో వరంగల్ నిట్ పాత్రను మరింత బలపరుస్తోంది.

# కొండంత అండగా కళ్యాణ లక్ష్మ పథకం

» పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత

» కల్యాణ లక్ష్మ పథకం ద్వారా రూ. లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం

» పేద వర్గాల సంక్షమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 9**
పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మ/షాది ముబారక్ పథకం గొప్ప వరం లాంటిదని, ఆడపడుచు పెళ్లికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మ, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ధర్మసాగర్ మండలానికి సంబందించిన 29మంది కల్యాణ లక్ష్మ లబ్ధిదారులకు 29లక్షల 03వేల 364 రూపాయల విలువగల చెక్కులను 22మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 9 లక్షల 55 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. అలాగే వేలేరు మండలానికి సంబందించిన 16 మంది కల్యాణ లక్ష్మ లబ్ధిదారులకు రూ. 16 లక్షల 01వేల 856 రూపాయల విలువగల చెక్కులను, 15 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 3 లక్షల 21 వేల 500 రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ ల నాయకత్వంలో గ్రామాల అభివృద్ధి చెందాలని, ఆ రకంగా మనందరం కలిసి పని చేద్దాం అని తెలిపారు. పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మ పథకం కొంత ఆర్థిక వెసులుబాటును కల్పిస్తున్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. ఇంట్లో ఆడపిల్ల పెళ్లి చేయాలి అంటే తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, కానీ ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఒక లక్ష 116 రూపాయలు ఎంతో భరోసా ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో రైతు సంక్షమపైన, మహిళా సంక్షమం పైన ప్రత్యేకించి పేద వర్గాల సంక్షమం పైన దృష్టి పెట్టి కొత్తగా అనేక సంక్షమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ ఇంటికి 200యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ షాపుల ద్వారా పేద వర్గాలకు సన్నబియ్యాన్ని పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి సంక్షమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు. ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ గ్రామాల వారిగా సమీక్షలు చేస్తూ ఎక్కడైనా సమస్యలుంటే వాటన్నిటిని కూడా పరిష్కరిస్తూ మనం ముందుకు వెళ్తున్నాం కాబట్టే ఇవాళ మొదటి స్థానంలో నిలిచామని ఇది చాలా సంతోషకరమైన విషయం అని పేర్కొన్నారు. వాస్తవంగా రాష్ట్ర ప్రభుత్వం పైన అప్పుల భారం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పేద వర్గాల సంక్షమనికి, సంక్షమ పథకాల అమలుకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం పథకాల పేరిట అభివృద్ధి పేరిట విపరీతమైన అవినీతి అక్రమాలకు పాల్పడిందని అన్నారు. ముఖ్యమంత్రి మొదలుకొని స్థానికంగా ఉండే ఎమ్మెల్యే వరకు ఏ రకంగా దోచుకున్నారో మనందరి కూడా తెలుసని తెలిపారు. ఇక మన నియోజకవర్గానికి గొప్ప చరిత్ర ఉందని పనులు, పథకాలు, పదవులు అమ్ముకున్నారని ఆరోపించారు. ఆ చెడ్డ పేరును తొలగించి అవినీతి రహితమైన పాలన అందించేందుకు కృషి చేస్తున్నానని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో గాని, కల్యాణ లక్ష్మ షాదీ ముబారక్ చెక్కుల విషయంలో గాని సీఎంఆర్ఎఫ్ విషయంలో గానీ ప్రభుత్వ పథకాల విషయంలో గాని ఎవరు కూడా ఒక్క రూపాయి వేరే వారికి ఇవ్వవలసిన అవసరం లేదని సూచించారు. మీకు రావలసిన ప్రభుత్వ పథకాలు మీ ఇంటికే వస్తాయి, మీ దగ్గరికి వస్తాయని తెలిపారు. అవినీతి అక్రమాలను తగ్గించి సుపరిపాలన అందిస్తూ ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో వేగంగా ముందుకు తీసుకుపోవాలనే ఆలోచనతోనే ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో, సంక్షమ పథకాల అమలులో మీ అందరి సహకారం కావాలని, మీ అందరి భాగస్వామ్యం కూడా కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఫీజు రియంబర్స్మెంట్ విడుదలలో..
# నిర్లక్ష్యం తగదు!

» సామాజిక కార్యకర్త,విద్యార్థి నేత ఆదిత్య

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 9**
తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు, ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని సామాజిక కార్యకర్త,విద్యార్థి నేత ఆదిత్య, ఆరోపించారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుకు ఆధారమైన ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ఇప్పటివరకు విడుదల కాకపోవడం దురదృష్టకరమని ఆదిత్య అన్నారు. ఈ ఆలస్యం వల్ల వేలాది మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి ఎటువంటి గణనీయమైన విదేశీ పెట్టుబడులు రాలేదని విమర్శించారు. ప్రచార ఆర్భాటానికి పరిమితమైన. ఈ,కార్యక్రమాలకంటే,విద్య,ఉపాధి,ప్రజాహిత అంశాలపై ప్రభుత్వం జవాబుదారీగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాలను చేపడతామని ఆదిత్య స్పష్టం చేశారు.

## అవంతిలో.. ఘనంగా సంక్రాంతి సంబరాలు





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 9**
తెలుగువారికి అత్యంత ప్రీతిపాత్రమైన సంక్రాంతి సంబరాలు పండుగకు ముందే ప్రారంభమయ్యాయి. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థల నిర్వాహకులు కళాశాలల్లో సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం బర్కత్పురలోని అవంతి కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. సంప్రదాయ దుస్తుల్లో చూడముచ్చటగా ఉన్న విద్యార్థులు.. అంద మైన రంగవల్లులు, భోగి మంటలు, పొంగలి తయారు, డూడూ బసవన్నల కోలాహలంతో ఆద్యంతం ఆకట్టుకున్నాయి. సంస్కృతి, సంప్రదాయాల కు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ మనకు ఎంతో ప్రధానమైందని అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి ఎం.శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు. విద్యార్థులు, యువతకు దేశ సంస్కృతిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విశేష ఆచార సంస్కృతులు నెలకొన్న దేశంలో జన్మించినందుకు ప్రతి ఒక్కరూ ఎంతో గర్వపడాలనిచెప్పారు. విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను చాటేందుకు సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నా మని చెప్పారు. మన పండగల వెనుక ఉండే రహస్యాలు తెలుసుకునేందుకు అందరూ ప్రయత్నించాల న్నారు. భవిష్యత్ తరాలకు మన పండుగల విశిష్టతను తెలియజేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. విదేశీయులు సైతం అనుసరిస్తున్న మన దేశ సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఓయు కామర్స్ విభాగం హెడ్ ప్రొఫెసర్ ప్యాట్రిక్స్, బ్రహ్మకుమారీస్ డాక్టర్ శ్రీలత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ జయప్రద, ప్రొఫెసర్ రాకేష్, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల భద్రత కోసం చర్యలు

**తెలుగు వెలుగు హైదరాబాద్,జనవరి9**
మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ వారం పలు విస్తృత చర్యలు చేపట్టామని డీసీపీ సృజన కరణం తెలిపారు. ఆపరేషన్ స్మైల్లో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కేసులు నమోదు చేసి 215 మంది పిల్లలను, అంటే 200 మంది బాలురను మరియు 15 మంది బాలికలను విజయవంతంగా రక్షించగలిగారు . సైబరాబాద్ షీ టీం బృందాలు ఈ వారంలో మొత్తం 127 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 59 మందిని రెడ్ హ్యాండెడ్గా అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 63 ఖ।బిబా కేసులు నమోదు కాగా, మిగిలిన వారికి కౌన్సెలింగ్ చేశారు. అదేవిధంగా, మహిళల నుండి అందిన 17 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించాయన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలును పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు కేంద్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా 31 కుటుంబాలను తిరిగి కలిపి, వారి కుటుంబాల్లో వెలుగులను నింపారు. సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం బృందాలు మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మహిళలను వేధించడం, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, మహిళలను నిరంతరం వెంబడించడం, భిక్షాటన, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. మొత్తం 6,615 మందికి అవగాహన కల్పించామన్నారు.

# వన దేవతల ఘన కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలి

» ప్రపంచ చరిత్రలో ప్రత్యేక మైలు రాయిగా మేడారం ఆలయం నిలుస్తుంది

» గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, గొట్టు గోత్రాలు ఆచారాలు ప్రతిబింబించేలా ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ

» ఆదివాసులు మూల పురుషులుగా ఉన్నారు.

» మేడారం అభివృద్ధి పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ

» రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 9**
వన దేవతల ఘన కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలని,గిరిజన సంస్కృతి సంప్రదాయాలు, గొట్టు గోత్రాలు ఆచారాలు ప్రతిబింబించేలా ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ జరుగుతున్నదని,
ప్రపంచానికి ఆదివాసులు మూల పురుషులుగా ఉన్నారని, మేడారం అభివృద్ధి పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శుక్రవారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం మేడారం హరిత హెూటల్ లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, లతో కలిసి మీడియా ఆత్మీయ సమ్మేళన సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం రూ.
251 కోట్ల రూపాయల నిధులతో చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. మేడారం జాతర లో శాశ్వత ప్రతిపాదికన జరుగుతున్నా అభివృద్ధి పనులు, జాతర నిర్వహణ అంశాలు ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మీడియా ప్రతినిధులను కోరారు. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా, ఇంటి ఇలావేల్పులుగా సమ్మక్క సారలమ్మ దేవతలు ప్రసిద్ధి చెందారని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘశుద్ధ పౌర్ణమి వెన్నెల వెలుగులలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాల డోలు వాయిద్యాల నడుమ జిల్లా అధికారుల గౌరవ వందనంతో గిరిజన నృత్యాల తో వన దేవతలు గద్దెల పైకి రావడం తో భక్త జనం భక్తి పారవశ్యం తో పులకరిస్తారని పేర్కొన్నారు. ఈ మహాద్భుత ఘట్టం ఆవిష్కృతం కోసం కోట్లాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారని తెలిపారు.
గద్దెల పునరుద్ధరన ముఖ్యమంత్రి చేతుల మీదుగా 19వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని ,18వ తేదీ సాయంత్రం ముఖ్యమంత్రి మేడారం చేరుకుంటారని, గద్దెల పునరుద్ధన ప్రారంభ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆలయ పునరుద్ధన విషయం లో గిరిజన పెద్దలతో, పూజారులతో, ఆదివాసి సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామని , అందరి సమ్మతి, సంతకాలతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. జాతర లో మహిళా సంఘాల సభ్యులకు ప్రాధాన్యత ఇస్తూ వారికి బొంగు చికెన్, ఇప్ప పువ్వు లడ్డు ప్రత్యేక దుకాణాలు పెట్టించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతర నిర్వహించడం జరుగుతుందని, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.
జాతర లో ప్రస్తుతం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని , జాతర సమయం లో 30వేల మంది సిబ్బంది,జాతర అనంతరం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. జాతర ప్రాంతాన్ని 8 జోన్స్ గా, 42 సెక్టార్లుగా విభజించి ప్రతి జోన్ లో 8 మంది అధికారులు ఉంటారని అన్నారు. తదనంతరం జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ మేడారం జాతర సమయంలో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తాడ్వాయి - మేడారం, పసర - మేడారం రహదారుల వెంట ప్రతి 2 కిలోమీటర్లకు ఒక చెక్పోస్ట్ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.
జాతర నిర్వహణ కోసం సుమారు 20 మంది ఐపీఎస్ అధికారుల సేవలను వినియోగించు కుంటామని, భక్తులకు సేవలు అందించడానికి స్థానిక యువత సిద్ధంగా ఉన్నారని, వాహనాల పార్కింగ్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అన్నారు..జాతర పరిసరాలను 450 సీసీ టీవీ, 20 ప్రత్యేక డ్రోన్స్ నిఘా తో పర్యవేక్షణ చేస్తున్నామని, ప్రత్యేకంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్ ద్వారా గద్దెల ప్రాంగణం లో భక్తుల రద్దీని పర్యవేక్షంచడం జరుగుతుందని పేర్కొన్నారు. క్రౌడ్ మేనేజ్మెంట్ కోసం 20కి పైగా డ్రోన్లను ఉపయోగిస్తూ, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షస్తున్నామని వివరించారు. అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హీట్ మ్యాప్ టెక్నాలజీ ద్వారా అధిక జనసాంద్రత ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీంతో జన సమూహ నియంత్రణ మరింత సమర్థవంతంగా సాగుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, వరంగల్ ములుగు మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని చైతన్యపరచడంలో టీఎస్ జెయు పాత్ర అభినందనీయం

» జాతీయ రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**తెలుగు వెలుగు చీఫ్ జీరో, జనవరి 9**
సమాజాన్ని చైతన్యపరచడంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జెయు) పాత్ర అభినందనీయం,ఆదర్శనీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ప్రభుత్వ, సామాజిక, ప్రజా చైతన్య కార్యక్రమాల నిర్వహణలో టీఎస్ జెయు ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుందని పేర్కొన్నారు..టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగోని ఆదేశాల మేరకు,వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షులు కందికొండ మోహన్, ఉపాధ్యక్షులు ఈద శ్రీనాథ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం వరంగల్ చౌరస్తా నుంచి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరుకాగా,ప్రత్యేక ఆహ్వానితులుగా వరంగల్ డీటీఓ శోభన్,ట్రాఫిక్ సీఐ సుజాత, జాతీయ యువజన అవార్డు గ్రహీత సామాజికవేత్త మండల పరశురాములు,వరంగల్ ఎమ్మార్వో శ్రీకాంత్,ఎన్సీసీ కెప్టెన్ సతీష్,ఎక్స్ కెప్టెన్ పారిజాతం, ఎల్టీ కె స్వప్న,ప్రిన్సిపల్ ఏ. సంపత్,ఇంతేజార్ గంజ్ సీఐ షుక్రు,మట్టెవాడ సీఐ కరుణాకర్ రావు, ఎస్సైలు సందీప్, వెంకటేశ్వర్లు, రవికిరణ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను బాధ్యతగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా అనుసరించాలని, రోడ్డు దాటేటప్పుడు నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా వెనుక కూర్చున్నవారు కూడా హెల్మెట్ ధరించడం అత్యవసరమని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల స్వప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు. ప్రజల భద్రత కోసమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. డీటీఓ శోభన్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యంతో ప్రమాదాల బారిన పడకూడదని సూచించారు. ట్రాఫిక్ సీఐ సుజాత, ఇంతేజార్ గంజ్ సీఐ షుక్రు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని,ప్రతి ఒక్కరూ తమ భద్రతను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని అన్నారు. ఈ ర్యాలీలో కార్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో టీఎస్ జెయు రాష్ట్ర నాయకులు తోకల అనిల్,నాగపురి నాగరాజు,నరేష్,వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు బత్తుల సత్యం, కందికొండ గంగరాజు,లింగబత్తిని కృష్ణ,అడుప అశోక్,నాగపూరి అవినాష్,కౌడగాని మోహన్, నీరుటి శ్రీహరి,మంతెన సురేష్, రావుల నరేష్,28వ డివిజన్ అధ్యక్షుడు సంపత్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, మోటివేటర్ బరుపాటి గోపి,ఎన్సీసీ విద్యార్థులు,ధ్రువ,పద్మావతి కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చికుతలు కోస్తే ఊరుకునేది లేదు ఖబర్దార్ తీన్మార్ మల్లన్న - తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు .



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 9**
తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు మాట్లాడుతూ యూట్యూబ్ ఛానల్ పేరు మీద రాజకీయం చేస్తున్న తీన్మార్ మల్లన్న ఒక ఎమ్మెల్సీగా కొనసాగుతూ, నమ్ముకున్న ప్రజలను వంచిస్తూ బహుజన బిడ్డ సావుకి కారకులైన నీవు ఎస్సీ ఎస్టీ ,బీసి , మైనార్టీ ల పక్షన ,తెలంగాణ ఆత్మగౌరవ తో పాటు సామాజిక తెలంగాణ కోసం పోరాడుతున్న కవిత గురించి మాట్లాడే నైతిక అర్హత నీకు లేదు అని అన్నారు. రాజకీయ పార్టీ ఏర్పాటు చేసి బహుజనులకు ఏమీ చేసింది లేదు అని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని కులాల ,తెగల ,వర్గాల స్థితిగతులను తెలుసుకొని అన్ని జిల్లాలలోని మేధావుల సలహాలు తీసుకొని విద్య ,వైద్య ,వ్యాపార వేత్తల సలహాలు తీసుకొని, ఒక గొప్ప ఎజెండాతో జాగృతి పార్టీ ఆవిర్భావం కాబోతుందనీ,లోతుగా అధ్యయనం చేసి కవిత ఈ నిర్ణయం తీసుకోబోతుందనీ తెలిపారు.

## శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు






**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 9**
శ్రీవేదం ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో వచ్చి బొమ్మల కొలువు ఏర్పాటు చేసి రంగవల్లులతో పాఠశాల ఆవరణ అందంగా తీర్చిదిద్దారు. చిన్నారులు హరిదాసు వేషంలో హరిలోరంగ హరి అంటూ నృత్యం చేస్తూ వచ్చి చూపులను ఆకట్టుకున్నారు. చిన్నారులపై పాఠశాల సిబ్బంది , కరస్పాండెంట్ డా. బొమ్మ శ్రీనివాస్ గౌడ్ భోగిపళ్ళు పోసి ఆశీర్వదించా.రు అనంతరం భోగిమంటలు వెలిగించి ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల, విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఎస్ వి జె సి బాలికల కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు.



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 9**
కరీంనగర్ పట్టణంలో గల ఎస్ వి జె సి బాలికల కళాశాలలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి న్యాయ నిర్ణీతగా మాజీ మున్సిపల్ కార్పొరేటర్ బండారి వేణు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు లు వ్యవహరించగా కార్యక్రమానికి ముఖ్య వక్తగా కళాశాల డైరెక్టర్, సెక్రటరీ మైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి పండగను కళాశాల ఆవరణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ వాటి గొప్పతనాన్ని వారిదైనశీదిక జీవితంలో అలవర్చుకోవాలని, చదువుతోపాటు, ఉన్నతమైన క్రమశిక్షణ కలిగి జీవితాన్ని అలవర్చుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సందేశం ఇచ్చారు. కళాశాల ఆవరణంలో వేసిన ముగ్గులు అద్భుతంగా ఉన్నాయని ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభ పాటవాలు ప్రదర్శిస్తున్నారని అందరు విజేతలే అని ఈ సందర్భంగా కొని ఆడారు. ఆటపాటలతో అందమైన ముగ్గులతో కళాశాల ఆవరణం హోరెత్తి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఇది ఎంతో మనోల్లాసాన్ని ఇస్తుందని ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాస్తే ఉన్నత ఫలితాలు వస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కాంతాల రాశీరెడ్డి, బాలుర కళాశాల ప్రిన్సిపాల్ వెంకట వరప్రసాద్, డైరెక్టర్లు సంతోష్ రెడ్డి వంగల, సింహాచలం హరికృష్ణ, వీరితోపాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రుద్రంగి నూతన ఎస్సైగా ఎం. మోతీరామ్




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
రుద్రంగి పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా ఎం. మోతీరామ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై బి. శ్రీనివాస్ బదిలీ కావడంతో, ఆయన స్థానంలో మోతీరామ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా ఇక్కడ పనిచేసిన బి. శ్రీనివాస్ బదిలీపై వేములవాడ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మోతీరామ్‌కు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ఆ మహనీయుడి బాటలో మేమందరం









**- జోగిపేటలో నూతన ప్రెస్ కార్యాలయం ప్రారంభం**
**-అన్ని యూనియన్లు మాకు సమానమే..**
**- గౌరవ అధ్యక్షులు చాపల సత్యం**
**- అధ్యక్షులు మెట్టు రమేష్**

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలో ఉర్దూ కవి, కమ్యూనిస్టు యోధుడు అందోలు గడ్డపై పుట్టిన మగ్దూమ్ మోహియుద్దీన్ పేరున కొంతమంది జర్నలిస్టులు కార్యాలయాన్ని ప్రారంభించుకున్నారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులు, గ్రామీణ ప్రాంత విలేకరులు కలిసి మగ్దూమ్ మోహియుద్దీన్ పేరున ప్రెస్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ అసోసియేషన్ కార్యాలయాన్ని శుక్రవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి, మగ్దూమ్ మోహియుద్దీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కార్యాలయం ప్రారంభించుకున్నారు. సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చాపల సత్యం మాట్లాడుతూ జోగిపేట పట్టణ కేంద్రంలో ఆందోల్ ముద్దుబిడ్డ కమ్యూనిస్టు యోధుడు, ఉర్దూ కవి పేరిట ప్రెస్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు. మగ్దూమ్ మోహియుద్దీన్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడలు మాకు ఆదర్శమని, ఆయన బాటలో నడవడం జర్నలిస్టులకు పునాది బాటలు అవుతాయన్నారు. అనంతరం అధ్యక్షులు మెట్టు రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకై , కలం గళం మా ఆయుధమనే నినాదంతో మహనీయుడు మగ్ధూమ్ మొహియుద్దిన్ పేరిట జోగిపేట పట్టణంలో అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా స్థానికంగా ఉన్న జనని సంఘాల యూనియన్లు పాత్రికేయులు అందరూ మాకు సమానమే అని అన్నారు. అటు ప్రజలకు ప్రభుత్వానికి నికార్సాయినా నిజమైన వార్తలను అందించడమే మా లక్ష్యమని, జర్నలిస్టుల హక్కుల సాధన పోరాటం ఉంటుందని దీనికి ప్రభుత్వం అధికారులు సహకారం ఉండాలని ఆయన కోరారు. సలహాదారులు కుసంగి మహేష్ మాట్లాడుతూ ఈరోజు ఆందోలు ముద్దుబిడ్డ మహనీయుడు మగ్దూమ్ మోహియుద్దీన్ పేరిట జర్నలిస్టుల కార్యాలయం ఓపెన్ చేసుకోవడం శుభ పరిణామమన్నారు. యూనియన్ లో ఉన్న నాయకులు అందరూ ఐకమత్యంతో ఒక కుటుంబంలా కలిసి ప్రజలకు ప్రభుత్వానికి నిజమైన వార్తలను అందించాలని.. అంతేకానీ విభేదాలకు తావు లేకుండా చూడాలన్నారు. యూనియన్ లో ఉన్న ఎవరైనా తీర్మానం మరిచి అతిక్రమిస్తే యూనియన్ కమిటీ సభ్యుల నిర్ణయం మేరకు వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈరోజు కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్య అతిథులందరికీ పేరుపేరునా యూనియన్ కమిటీ అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, సలహాదారులతో పాటు కమిటీ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్, సిపిఎం పార్టీల నాయకులు, గ్రామ ప్రముఖులతోపాటు పలు జర్నలిస్టు సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

# లేడిస్ క్లబ్ ఆద్వర్యంలో బొమ్మల కొలువు









**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 09:**
గోదావరిఖనిలోని ఇల్లందు క్లబ్ లో ఆర్.జి.1 లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ అధ్యక్షతన బొమ్మల కొలువు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్ సతీమణి ఎల్.వి.మాలతి సూర్యనారాయణ, సంస్థ డైరెక్టర్ (ఇ.అండ్.యం) తిరుమల్ రావు, సంస్థ డైరెక్టర్స్ కె.విజయలక్ష్మ వెంకటేశ్వర్లు, పద్మ తిరుమల రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయను కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు డైరెక్టర్ క్యాంపు ఆఫీస్ నుండి భారీ ఎత్తున ఊరేగింపుతో వచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ బొమ్మల కొలువులో మన సంస్కృతి సంప్రదాయం ఉట్టి పడేలా ఉన్నాయని ఇందులో ప్రత్యేకంగా 7 వైకుంఠ ద్వారాలు చేదా బావి, పొలము, భోగి పండ్లు పోసే కార్యక్రమం, సమ్మక్క సారలమ్మ, చిలకలగుట్ట, నవగ్రహవనాలు, రాశి వనాలు, ఏడు విష్ణుద్వారాలు తో గరుడ ప్రవేశం, అమ్మోరు, శివుడు, రైసింగ్ తెలంగాణ, శాంతి బౌద్ధ విగ్రహం, ప్రాచీన వస్తువులు అన్ని ప్రదర్శించారు. ఈ విధంగా పల్లెటూరి వాతావరణన్ని సృష్టించి పూర్వపు చరిత్రని ప్రస్తుత వారికి తెలిపేలా బొమ్మల కొలువును ఏర్పాటు చేసిన కుటిరం, మంచే, సంక్రాతి సంబురాలలో ఏర్పాటు చేసే, చుట్టు ప్రక్కల పల్లెటూరి వాతావరణం, చేదాబావి, సమ్మక్క సారక్క సంస్కృతి అనే వివిధ రకాల బొమ్మలతో పలు అంశాలపై అవగాహన కలిగేలా బొమ్మలను ఏర్పాటు చేశారు. అలాగే తెలంగాణ సాంస్కృతీ సాంప్రదాయాల పురాతన పనిముట్లు, ప్రత్యేక ఆకర్షణ నిలిచాయి, ధనుర్మాసం సందర్భంగా దశవతారాలు వేషాదారణ తత్త్వంతో ఉట్టి పడే విధంగా వివిధ అలంక్రుత బొమ్మల కొలువు నిర్వహించారు. ఈ బొమ్మల కొలువు వలన అందరికీ శుభం జరుగుతుందని తెలిపారు. అతిథులు గణపతి పూజ చేసి ప్రారంభించి పాలు పొంగించి వేడుకలు నిర్వహించారు. అలాగే బొమ్మల కొలువులో గణపతి దేవునికి మంగళహారతులు ఇచ్చి అందరి మీద కరుణ కటాక్షలు ఉండాలని కోరారు. ప్రతి ఏటా నిర్వహించే బొమ్మల కొలువు ఎంతో రమ్యంగా ఉంటుందని, ఇక్కడి వాతావరణం చూడ చక్కని దృశ్యాలతో ఆకట్టు కునేలా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా లేడీస్ క్లబ్ సభ్యులు చేసిన ఆధ్యాత్మికతతో దశావతారాల థీమ్ బొమ్మల కొలువు అంగరంగ వైభవముగా సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్జీ. 1,2,3 జీఎంలు డి.లలిత్ కుమార్, మధుసూదన్, ఆర్జీ రేజియన్ క్వాలిటి జిఎం సుజోయ్ మజుందర్, రెస్క్యు జియం శ్రీనివాస రెడ్డి, త్రిప్తి అంబర్ కిషోర్ జా కమిషనర్ ఆఫ్ పోలీస్ సతీమణి, ఆర్జీ. 1,2,3, ఎయల్పి, ఇతర ఏరియాల జియంల సతిమణులు బి.వనజ వెంకటయ్య, ఎస్.తిరుమల, సుప్రియ సుజోయ్ మజుందర్, కె.వాణి శ్రీనివాస రెడ్డి, ఎన్.అలివేణి సుధాకర రావు, ఉమ శ్రీనివాస్, వెంకటలక్ష్మ నాగేశ్వరరావు, సునీత రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మ రఘు కుమార్, ఆర్జీ.1 ఏరియాలోని అన్ని గనుల మరియు డిపార్ట్మెంట్ శాఖ అధికారులు, అధికారులు, లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరీష చంద్రశేఖర్, లేడిస్ క్లబ్ కమిటీ, సభ్యులతో పాటు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న విప్**





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా కార్యకర్తలు పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రానున్న మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు అండగా ఉంటూ సంక్షమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఏకాభిప్రాయంతో సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ పద్ధతిలో అభ్యర్థుల ఎంపిక ఉంటుందని చెప్పారు. 28 వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి అవకాశం ఇవ్వాలని ప్రజలను ప్రతి ఒక్కరు కోరాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గతఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని, అందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిందని ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.. గతంలో బీజేపీ బిఆర్ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చిన వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఒక్క అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాలని కోరారు.. గత 50 సంవత్సరాలుగా వేములవాడ పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న చిరకాల కోరిక రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా సాగుతున్నాయి, గత ప్రభుత్వం రాజన్న ఆలయాన్ని అభివృద్ధి కేవలం రంగు రంగుల వీడియోల్లో మాత్రమే చేపట్టారని ఆనాడు కేసీఆర్ రాజన్న తంతల మీద మాట్లాడుతూ నా లగ్గం ఇక్కడే అయ్యింది ఏటా 100 కోట్లు ఇస్తానని రాజన్న భక్తులను మోసం చేసిందన్నారు..కాని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.. రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తున్న క్రమంలో భీమేశ్వర ఆలయంలో భక్తులకు దర్శనాలకు ఏర్పాట్లు చేస్తే కొందరు భక్తులు వస్తారా అని మాట్లాడారని కానీ నేడు గత 3 నెలలుగా లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తున్నారని తెలిపారు. వేములవాడ ను పర్యటక రంగంలో అభివృద్ధి చేస్తున్నాని మొన్నటి రోజున గుడి చెరువులో బోటంగ్ ఏర్పాటు కోసం 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే నాంపల్లి లో రోప్ వే,ఎయిర్ క్రాఫ్ట్ ఏర్పాటు చేస్తామన్నారు.. రాజన్న ఆలయ అభివృద్ధి పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నన్నారు. ఎన్నికల్లో సమిష్టిగా పని చేసి ప్రతి పక్షలు చేస్తున్న దృష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, సాగరం వెంకటస్వామి, చంద్రగిరి శ్రీనివాస్, కూరగాయల కొమరయ్య, నామాల పోశెట్టి, నామాల చిన్న లక్ష్మరాజం పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ ఆక్ట్ కు వ్యతిరేకంగా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ కరీంనగర్ ఆధ్వర్యంలో మాస్ ధర్నా



తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 09

నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్ అసోసియేషన్ అండ్ ఫోరమ్ ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు కరీంనగర్ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు ప్రధాన కార్యదర్శి గర్రెపల్లి రాజమౌళి ఆధ్వర్యంలో మాస్ ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం బిఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేజర్ పొన్నం అజయ్ గారికి మెమోరాండం అందజేసినారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్( టా ప్ర )కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి కొట్లాడి పెన్షనర్స్ కు పెన్షన్స్ సాధించి పెట్టిన బిఎస్ నకారా ఆశయాలను వమ్ము చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సవరణలు పెన్షనర్స్ బిల్లు 2025 లో భాగంగా వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ ఆక్ట్ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ ఆలోచనను తీవ్రంగా ఖండించినారు .ఈ యాక్ట్ ప్రకారము పెన్షనర్స్ రెండు విధాలుగా విభజించబడి 31 డిసెంబర్ 2025 నాటికి పదవీ విరమణ పొందిన పెన్షనర్స్ ఇకముందు తమ పెన్షన్ లో ఎలాంటి పెరుగుదల లేకుండా నిరోధించే ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్స్ తో పాటు బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ కు కూడా వేతన సవరణ వర్తించినట్లు కేంద్ర ప్రభుత్వం ఎనిమిదవ వేతన సవరణ సంఘాన్ని ఆదేశించాలని కోరినారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు జనవరి 2026 నుండి వేతన సవరణ అమలు పరచి కమ్యూ టేషన్ రికవరీ పీరియడ్స్ 12 సంవత్సరాలకు కుదించాలని అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ 65 సంవత్సరముల నుండి అమలు పరచి ఈపీఎస్ పెన్షనర్స్ కు కనీస వేతనము 9000 రూపాయలు నిర్ణయించి నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని అన్నారు .ఎనిమిదోవ వేతన సంఘము ఎన్పీఎస్ యుపిఎస్ పెన్షన్ విధాన రద్దు కొరకు సిఫారసు చేస్తూ పాత పెన్షన్ విధానము అమలు పరచబడునట్లు నివేదికలో పొందుపరచి పెన్షనర్లు ఏ చీకు చింతా లేకుండా సమాజంలో గౌరవంగా జీవించేటట్లు చూడాలని కోరినారు. కార్యక్రమంలో టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ కోశాధికారి ఇరువంటే తిరుమలయ్య, బిఎస్ఎన్ఎల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి ఆదినారాయణ ,నాయకులు జి అంబరీష్, సిహెచ్ రాములు, ఎస్ భద్రయ్య, ఐ సుదర్శన చారి, కే స్వామి రెడ్డి, సిహెచ్ సత్యనారాయణ, వి.వి గిరి, వి సహదేవ్ తదితరులు పాల్గొని విజయవంతం చేసినారు

# రైతు సంక్షమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం వారి జీవితాల్లో వెలుగులు నింపుతుంది ఎమ్మెల్యే జారె



తెలుగు వెలుగు న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట.

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో రైతులకు ఉపయోగపడే అనేక కీలక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ చేనేత మార్కెటింగ్ టెక్స్టైల్స్ శాఖల మంత్రి తుమ్మల, నాగేశ్వరరావు.రాష్ట్ర నీటిపారుదల సి.ఏ.డి ఆహార పౌర సంబంధాల శాఖల మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి.ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో సి.సి రోడ్ల నిర్మాణానికి బాలికల కోసం హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు అలాగే వ్యవసాయ యాంత్రీకరణ పథకం జాతీయ సహజ వ్యవసాయ మిషన్ ను అధికారికంగా ప్రారంభించారు. భూసార,పరీక్షలు మొక్కల విశ్లేషణకు ఉపయోగపడే ఆధునిక ప్రయోగశాలను ప్రారంభించి సహజ వ్యవసాయంపై ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు వివరించారు వ్యవసాయ ఉత్పాదకత పెంపుదల ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచుకునే విధానాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.అనంతరం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి సూచనలను నేరుగా విని రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై స్పష్టత కల్పిస్తూ, వ్యవసాయ రంగ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం (రైతు మేళ) నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఐ.టి.డి.ఏ పిఓ బి. రాహుల్ భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు,జిల్లా స్థాయి ఉన్నత అధికారులు ఆయా శాఖల అధికార యంత్రాంగం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రైతు సంక్షమమే లక్ష్యంగా, ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావాలన్నదే తమ ధ్యేయమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు.

# నీళ్ల కోసం గ్రామపంచాయతీ ఎదుట ఖాళీ బిందెలతో మహిళల ధర్నా

- రెండు నెలలుగా నీళ్లు రావడంలేదని మహిళల అరణ్య రోదన
- పట్టించుకోని అధికారులు మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం
- తమకు నీళ్లు అందించాలని మహిళల ధర్నా



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో గత రెండు నెలలుగా నీళ్లు రావడంలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తూ శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ.... రెండు నెలల నుండి నల్లాలు రాక నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని అధికారులు మరియు గ్రామపంచాయతీ కార్యవర్గం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు పండుగ సమీపిస్తున్న కనీసం వాడుకోవడానికి కూడా నీళ్లు లేక బోర్ల కానుండి బిందెలతో మోసుకుంటున్నామని తెలిపారు ఈ ఇబ్బందులను జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత అధికారులు వెంటనే స్పందించి తమకు నీళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో..... మన్నూరు పూర్ణమ్మ, కటకం ఈశ్వరమ్మ , లింగమ్మ, తడకమళ్ల గంగమ్మ, తడకమళ్ల యాదమ్మ తడకమళ్ల హేమలత, పానగంటి స్వప్న, కటకం రమ, జ్యోతి, కటకం రవి, బొంకూరి మల్లేష్ , తడకమళ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,






తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 9, 2026:

ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా అన్ని రంగాలలో ఆత్మస్థైర్యంతో రాణించవచ్చని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం సి ఎం కప్ క్రీడలు 2025లో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తాలో మంచిర్యాల డి.సి.పి. ఎ. భాస్కర్, ఎ.సి.పి. ఆర్. ప్రకాష్, మంచిర్యాల జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి హనుమంత రెడ్డి, ఇతర అధికారులు, క్రీడాకారులతో కలిసి టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ తెలంగాణ క్రీడల సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సి ఎం కప్ 2025 2వ ఎడిషన్ క్రీడా పోటీలను మంచిర్యాల జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని, చేసే ప్రతి పనిలో ఏకాగ్రత పెరుగుతుందని, అన్ని రంగాలలో రాణించవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి విద్యా సంస్థలు కొంత సమయం ఆటలు, క్రీడలకు కేటాయించాలని తెలిపారు. సి ఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడా పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్టా టెడ్ ఎడ్ టాక్స్ విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన వేముల వర్షిత



తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 09

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ మరియు ఎస్సీఆర్టీ తెలంగాణ వారి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ డైట్ లో టెడ్ ఎడ్ స్టూడెంట్ టాక్స్ అదే విధంగా తెలంగాణ ఇంగ్లీష్ ఒలింపియడ్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సీనియర్ కేటగిరి టెడ్ ఎడ్ టాక్స్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) హుజురాబాద్ పదవ తరగతి విద్యార్థిని వేముల వర్షిత ప్రథమ స్థానాన్ని పొంది, రాష్ట్రస్థాయికి ఎంపిక అయింది. తను ఎన్నుకున్న అంశంలో న్యాయ నిర్ణేతలను, అధికారులను ఉపాధ్యాయులను తన ప్రసంగంతో అందరిని ఆకట్టుకుని రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడాన్ని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మొండయ్య , సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి , ఎల్టా ప్రతినిధులు వినయధర్ రాజు, వేణుగోపాల చారి, శ్రీనివాస్ మరియు ప్రవీణ్ కుమార్ లు వర్షితను మరియు మెంటార్ టీచర్ అర్చన జవహర్ అవస్తి ని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి తిరుమల ,రాష్ట్ర స్థాయిలో ఇదే విధమైనటువంటి ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానం పొందాలని ఆకాంక్షించారు. వర్షిత మరియు గైడ్ మెంటార్ టీచర్ అర్చన జవహర్ అవస్తి ని అభినందించారు.

# రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి

విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు



తెలుగు వెలుగు న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 09

రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు పేర్కొన్నారు. రోడ్డుభద్రతా మాసోత్సవాల సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్ ఆవరణలో విద్యార్థులకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుభద్రతా నిబంధనలను ఆచరణలో పెడితే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు మాట్లాడుతూ...రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం జాతీయ రోడ్డు భద్రతా మాసంలో పాదచారుల భద్రత కోసం, జీబ్రా క్రాసింగ్‌లను గుర్తించి, వాటిని ఉపయోగించాలని ప్రచారం చేయాలి.పాదచారుల బోర్డులు ఏర్పాటు చేసి, "ఆగి, చూసి, ఎడమ, కుడి, ఎడమ" వంటి నియమాలు పాటించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండెంట్ కోటేశ్వర్లు, రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హెూంగార్డ్ సురేష్ , విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఏసీబీకి చిక్కిన గానుగబండ గ్రామ పంచాయతీ కార్యదర్శి... బర్పటి కృష్ణ

అతని ఇంటిలో సోదాలు జరుపు తున్న అధికారులు



జనవరి 9 తెలుగు వెలుగు న్యూస్ తుంగతుర్తి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం అనుమతి కోసం కార్యదర్శి సంప్రదించాడు అతడు 6000 రూపాయలు లంచంగా ఇస్తేనే అనుమతి ఇస్తానని చెప్పడం జరిగింది ఆ వ్యక్తి ఏసీబీలను ఆశ్రయించాడు చేసేది లేక 6000,వేల రూపాయలు పంచాయతీ కార్యదర్శికి ఇస్తుండగా అధికారులు అతనిని ఉన్నఫలంగా పట్టుకోవడం జరిగింది ఏసీబీ అధికారుల ఆధీనంలో శుక్రవారం నల్లగొండ జిల్లా ఏసీబీ డిఎస్పి జగదీష్ చంద్ర తోపాటు సంబంధిత అధికారులు కుక్కడం గ్రామంలో ఉన్న తన సొంత ఇంటిని సోదా చేయడం చేయడం జరిగింది అనంతరం కృష్ణను కోర్టులో హాజరు పరుస్తున్నామని సంబంధిత అధికారి తెలపడం జరిగింది

# వినాయక్ నగర్ లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్...



మేడ్చల్ మల్కాజిగిరి,09 జనవరి తెలుగు వెలుగు న్యూస్..

మల్కాజిగిరి నియోజకవర్గం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వెస్ట్ కాకతీయ నగర్‌లో రూ.16 లక్షల వ్యయంతో నూతన రోడ్ పనులను కార్పొరేటర్ రాజ్యలక్ష్మ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ సాగర్, వెంకటేష్, కాలనీ అధ్యక్షుడు బాబురావు గౌడ్ పాల్గొన్నారు. అలాగే కాలనీ వాసులు రాజేష్, తిప్పరెడ్డి, లలిత, ఉష కిరణ్, పుష్పతో పాటు బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, మల్లేష్, సాయి సురేష్, జగదీష్, శృకేష్, రమేష్, శ్రీనివాస్, గురువయ్య తదితరులు హాజరయ్యారు.

# తుంగతుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షికోత్సవం...

ముఖ్య అతిథులుగా ఇంటర్మీడియట్ విద్య మరియు తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా



జనవరి 9 తెలుగు వెలుగు న్యూస్ తుంగతుర్తి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక జూనియర్ కళాశాలలో వార్షికోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్ మరియు తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయి బాబా ఇరువురు ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్య యొక్క గొప్పతనాన్ని దాని యొక్క ఆచరణను విద్య అనేది ఎంత ఎత్తుకు ఎదగాలన్న కారణం విద్యనని విద్య లేకపోతే అభివృద్ధి శూన్యమని తెలియజేశారు కాబట్టి రాబోయే సమాజంలో ఈ దేశానికి మీరే దిశ నిర్దేశకులు కావాలని తెలియజేశారు అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది అనంతరం ఇరువురిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన ఆచార్యులు రాజారాం ఆచార్యుల బృందం పుల్లయ్య నాగయ్య సతీష్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు

# ఔదర్యాన్ని చాటుకున్న తక్కెళ్ళపల్లి ప్రభాకర్ రావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 9 మహబూబాబాద్ జిల్లా




మండలంలోని మాధవాపురం ఉన్నత పాఠశాలలో ఇటీవల పదవీ విరమణ పొందిన తక్కెళ్ళపల్లి ప్రభాకర్ రావు వారి తల్లిదండ్రులైన తక్కెళ్ళపల్లి సుగుణమ్మ, అప్పారావు గార్ల జ్ఞాపకార్థం పాఠశాల అభివృద్ధి పనులకు 30 వేల రూపాయల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయులు వలబోజు స్నేహలత కి అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ "తను పదవీ విరమణ పొందిన పాఠశాల పై మమకారంతో ఈ చెక్కును అందజేస్తున్నట్లు తెలియజేశారు". అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్నేహలత ప్రభాకర్ రావు ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ సోమ గోవర్ధన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం నాగయ్య, రమాదేవి, పరమాత్మ చారి, బాబు రెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమవతి, మమత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టీచర్ల టెట్ పరీక్షను రద్దు చేయాలి!

- పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలి!!
- రాచకొండ ఉపేందర్, టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 9**



మహబూబాబాద్ జిల్లా లో సీనియర్ టీచర్లకు టెట్ పరీక్ష నుంచి నుంచి మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి లో మధ్యాహ్నభోజన సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల , విద్యారంగ సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నేడు దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారని తెలిపారు. సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, జాతీయ పెన్షన్ పథకం రద్దు చేసి ఉద్యోగుల భద్రతకోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమికోపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, అశాస్త్రీయమైన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల విలీనం, మూసివేతను ఆపివేసి అందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందించే కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శన లో ప్రధానోపాధ్యాయులు ధారావత్ బద్రు, ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్య ప్రకాష్, గొట్టిముక్కల పవన్ రాజ్, కుప్పం సూర్య తేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

**జనవరి 9, 2026:**





ప్రజా సంక్షమం, అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలన సందర్శించి కొనసాగుతున్న వంటశాల, ఇతర మరమ్మత్తు పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడిని నివారించేందుకు, ప్రతి నివాసానికి నిరంతరం త్రాగునీటిని అందించేందుకు పట్టణంలో అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణం, ఇతర పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులందరూ యూరియా పంపిణీ, వసతి గృహాలు, విద్యాసంస్థలను తనిఖీలు నిర్వహించాలి,

- కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను, యూరియా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ::
- (జిల్లా ఇంచార్జ్ కలెక్టర్) లెనిన్ వత్సల్ టోప్పో,

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 9**





మహబూబాబాద్ జిల్లా
కురవి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని (18) మండలాలకు సంబంధించి ప్రత్యేక అధికారులు, వారి మండల పరిధిలో ఉన్నటువంటి కస్తూరిబా గాంధీ పాఠశాలలను, ( కేజీ బీవీ), యూరియా పంపిణీ కేంద్రాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ తనిఖీ చేయాలని అన్నారు, అందులో భాగంగానే ఆయన కురువి మండల కేంద్రం, నేరెడ గ్రామంలో కేజీబీవీ పాఠశాలను సందర్శించారు, మెను ప్రకారం నాణ్యమైన భోజనాలు అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా చూసుకోవాలని అన్నారు. ఇతర ఆహార పథర్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాదాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరిక్షంచాలని జరిపించాలని విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. అలాగే మానసిక ఆరోగ్య, క్రీడలు, వ్యాయామం లాంటి తదితర అంశాలు పై కూడా విద్యార్థులకు నిత్య అవగాహన చేయాలని తెలిపినారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను విద్యార్థులతో పాటు, సిబ్బంది మొత్తం పాటించాలని, తాజా వేడి వేడి ఆహారం అందించాలని అన్నారు.
జిల్లాలో యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయని, ఆందోళన అవసరం లేదని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శుక్రవారం ఆయన కురవి మండలంలోని సందర్శించి పరిశీలించారు. భయాందోళనతో అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, అవసరం మేరకే రైతులు వినియోగించుకోవాలని సూచించారు. యూరియా అక్రమ నిల్వలు, బ్లాక్ మారెటింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక ఎంపీడీవో వీరబాబు సంబంధిత సిబ్బంది ఉన్నారు.
మహబూబాబాద్ మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, శనిగపురం యూరియా పంపిణీ కేంద్రం, కేజీబీవీ, నెల్లికుదురు మండలం ప్రత్యేక అధికారి జి. మరియాన్న,బయ్యారం మండలం ప్రత్యేక అధికారి అజ్మీర శ్రీనివాసరావు, యూరియా పంపిణీ, కేజీబీవీ పాఠశాల సందర్శించారు,

## ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల నందు జాబ్ మేళా విజయవంతం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు న్యూస్ జనవరి 9**



మహబూబాబాద్ జిల్లా
నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా కి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, ఎస్ఐ రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాబ్ మేళాకే విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులు యువకులు గృహిణిలు ఈ ఉద్యోగ సద్వినియోగం చేసుకోవాలి. ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అనేది భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో విస్తరించింది. వారి దగ్గర వివిధ రకములైన ఉపాధి శిక్షణలు ఉన్నాయి కాబట్టి నేర్చుకొని ఉద్యోగాలు చేస్తూ మంచి స్థాయిలో ఉండాలి అని ప్రిన్సిపాల్ అన్నారు.
జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి మాట్లాడుతూ మా ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. కార్ మెకానిక్, షోరూమ్ హెూస్టు, ఫుడ్ ప్రొడక్షన్, కంప్యూటర్ డేటా ఎంట్రీ వంటి ఉద్యోగ అవకాశాల కోసం ఉన్న ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి. ఈ కోర్సు వివరాలు రెండు నెలలు శిక్షణ పూర్తి చేసిన అనంతరం ఉద్యోగ అవకాశాలు 100% చూపిస్తున్నాం. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులు జాబ్ మేళాలో పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో వృత్తి విద్యా కోర్స్ నందు ఉద్యోగ అవకాశాల వేదికలో షాద్నగర్ సెంటర్ శిక్షణ నిపుణులు భాను ప్రకాష్, సామాజిక మాధ్యమాల కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

# రహదారి పై స్పీడ్ బ్రేకర్ లు నిర్మించాలి,

- ప్రమాదకరంగా మారిన శెట్టిపల్లి పోచమ్మ గుడి దగ్గరి జైపూర్,శెట్టిపల్లి,టేకుమట్ల రోడ్లు కలిసే రహదారి

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 9:**



మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని జైపూర్ నుండి శెట్టిపల్లి వెళ్ళే పోచమ్మ గుడి దగ్గర గల మూల మలుపు ప్రమాదకరంగా మారింది. టేకుమట్ల నుండి శెట్టిపల్లి పోయే రహదారి,జైపూర్ వెళ్ళే దారి తీన్ రాస్తా కలిసే దగ్గర అతివేగంతో వాహనాలు దూసుకుపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని,జాతీయ రహదారి కోసం మట్టి లారీలు , వేలాల లోని ఇసుక క్వారీ నుండి వచ్చే ఇసుక లారీలు,ఆర్టిసి బస్సులు ఈ దారిగుండ నిత్యం ప్రయాణిస్తుంటాయని, వీటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,ఇదివరకే ఆ దారిలో చాలా ప్రమాదాలు జరిగాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు దారుల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు నివారించవచ్చని ప్రయాణికులు తెలిపారు. సంబంధిత అధికారులు ,స్థానిక నాయకులు స్పందించి వాహనాల అధిక వేగం నియంత్రణ కోసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, స్థానిక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# సంక్రాంతి సెలవుల నేపథ్యంలో భీమారం కేజీబీవీ పాఠశాలలో అవగాహన కార్యక్రమం,

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 9:**



సంక్రాంతి సెలవుల సందర్భంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశంతో భీమారం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులతో భీమారం ఎస్.ఐ. శ్వేత , ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు సైబర్ మోసాలు, ఓటీపీ మోసాలు, ఏపీకే , ఫైళ్ల వల్ల కలిగే ప్రమాదాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం,పిల్లలపై వేధింపులు, ఆత్మహత్య ఆలోచనలు,అలాగే విద్య ప్రాధాన్యత వంటి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భీమారం ఎస్.ఐ.శ్వేత మాట్లాడుతూ, సోషల్ మీడియాలో వచ్చే తెలియని లింకులు లేదా ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేయవద్దని,ఎవరికీ ఓటీపీ వివరాలు ఇవ్వకూడదని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతతో వినియోగించాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. అలాగే విద్యార్థులు జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఆత్మహత్య వంటి ఆలోచనలు చేయకుండా ధైర్యంగా ముందుకు సాగాలని,విద్యే భవిష్యత్తుకు పునాది అని వివరించారు.

# మంచిర్యాల జిల్లాలో 20 మంది కారుణ్య నియామకాలు,





- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 9, 2026: మంచిర్యాల**

జిల్లాలో 20 మంది యువతను కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగాలలో నియమించడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తూ ఆకస్మాత్తుగా మరణించిన వారి కుటుంబ పోషణ నిమిత్తం ఆయా కుటుంబ సభ్యులలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని, ఈ క్రమంలో 20 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# దివ్యభద్రాద్రిలోఆదివారం గోదావరి హారతి అధిక సంఖ్యలో పాల్గొని తరించండి.

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 9 టెంపుల్ టౌన్ భద్రాచలం.**

దివ్య క్షత్రం భద్రాచలం పుణ్య స్నాన ఘట్టాల వద్ద 11వ తేదీ ఆదివారం సాయంత్రం5.00 గంటల నుండి 6 గం.30 నిమిషముల వరకు పవిత్ర పుణ్య గోదావరి నదీహారతి జరుగుతున్నది. అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని, రామానుగ్రహంతో
గోదావరి మాత శుభాశీస్సులు పొందగలరు. పంచభూతాలలోని అత్యంత ప్రాధాన్య మైన దైన మంచినీరు అత్యవసరమైనదిగా గుర్తించి నీటిని ఆరాధించాల్సిన అవసరం ప్రజలపై ఉన్నది.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ గారి చొరవతో ప్రతి వారం నిర్వహిస్తున్న గోదావరి హారతి భద్రాచలం గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతోందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ మహత్కార్యంలో అధిక సంఖ్యలో భక్తులుపాల్గొని జయప్రదం చేయగలరు.

# భారత రాష్ట్ర సమితి- బి ఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా...





- ఎన్నిరోజులైన అగ్రవర్ణాల పార్టీలో మనం కూలీలమే..
- తీన్మార్ మల్లన్న నేతృత్వంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరతా...
- బీకు నాయక్
- మాజీ జడ్పీ చైర్మన్ యాదాద్రి భువనగిరి జిల్లా

**తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా::**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మాజీ వాయిస్ జడ్పీ చైర్మన్
బీకు నాయక్
మాజీ జడ్పీ చైర్మన్ యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి పట్టణంలోని ఎస్వి హెూటల్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ గత సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ విధేయులుగా పని చేస్తూ పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తూ క్రమశిక్షణ గల కార్యకర్తగా నాకు గుర్తించి టిఆర్ఎస్ పార్టీ జడ్పీ వైస్ చైర్మన్ గా విధులు నిర్వహించారు.
టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ గా మారిన తర్వాత తరుణంలో కెసిఆర్ నాయకత్వంలో పార్టీకి సేవలందించాను జిల్లాలోని పెద్ద నాయకులు గుర్తింపు లేనందున తనకు సముచిత స్థానంతో భారత రాష్ట్ర సమితి- బి ఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నా.
బి ఆర్ఎస్ కు చెందిన నాయకులు నన్ను ఘోరంగా అవమానించారు.
బి ఆర్ఎస్ పార్టీ కి 18సంవత్సరాలు సేవ చేసాను.
బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డి కనీస మర్యాద ఇవ్వలేదు/పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించలేదు.
మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి నేను గిరిజన బిడ్డను కనుకే నన్ను అణిచివేశాడు.
ప్రోటోకాల్ ఆహ్వానం తో ముఖ్యమంత్రి పర్యటన లో ప్రెసిడెన్సియల్ సూట్ వద్ద నన్ను నువ్వెందుకు వచ్చావ్ వెళ్ళిపో అంటూ జగదీశ్వర్ రెడ్డి అన్నారు.
భరించలేని దుఃఖం తో అక్కడి నుండి వెళ్ళిపోయా..
రాజకీయ అవమానాలకు అవకాశం లేని బీసీ నినాద టిఆర్పి అనే పార్టీ ఉన్నది.
అగ్రకుల పార్టీ ల నుండి అందరూ బయటకు రావాలి. ఈ కార్యక్రమంలో. వాయిస్ ఎంపీపీ తుర్కపల్లి శ్రీనివాస్, పిఎసిఎల్ డైరెక్టర్ సిహెచ్ పాండు, చంద్రమౌళి కొమురయ్య శ్రీనివాస్ రాజయ్య, యాదగిరి యాదవ్ పోశెట్టి శ్రీనివాస్ శ్రీకాంత్ అశోక్ వెంకటేష్ సర్పంచ్ ధర్మారం మంగ్య మైనార్టీ సేల్ మాజీ అసద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి ,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం

జనవరి 9, 2026:





బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి, బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, బాలల సంక్షమ కమిషన్ చైర్మన్ మహమ్మద్ వహీద్ లతో కలిసి సంక్షమ శాఖల అధికారులు, పోలీసు, కార్మిక, విద్య, వైద్య-ఆరోగ్య, పౌర సంబంధాల శాఖల అధికారులతో ఆపరేషన్ స్మైల్ అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడి వారికి మంచి భవిష్యత్తును అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలు, బాల కార్మికులను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. కార్మిక శాఖల అధికారులు బృంద సభ్యులతో కలిసి పరిశ్రమలు, దుకాణాలు, నిర్మాణ ప్రాంతాలు ఇతర ప్రదేశాలను సందర్శించి బాల కార్మికులను గుర్తించాలని తెలిపారు. 14 సం?లలోపు వయసు కలిగి బాల కార్మికులు పని చేస్తున్నట్లుగా గుర్తించినట్లయితే సంబంధిత సంస్థల యాజమాన్యంపై కేసులు నమోదు చేసి, బాధిత బాలలకు నష్టపరిహారం అందించాలని తెలిపారు. బాల్యవివాహాలను నిర్మూలించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లయితే తెలిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. గుర్తించబడిన బాల కార్మికులకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలో ఆపరేషన్ స్మైల్ నిర్వహించడం జరుగుతుందని, ఇటుక బట్టీలలో పనిచేసే వారి పిల్లలను పాఠశాలలో చేర్పించడం, అవసరమైన పుస్తకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సంక్షమశాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సిహెచ్. దుర్గాప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా మైనార్టీ సంక్షమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, బాలల పరిరక్షణ కమిటీ అధికారి ఆనంద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్య క్షేత్రం భద్రాద్రిలో ఆదివారం జరుగుతున్న పుణ్యగోదావరి నదీ హారతి లోఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేయండి.



తెలుగు వెలుగు న్యూస్ జనవరి 9 టెంపుల్ టౌన్ భద్రాచలం.

దివ్య క్షత్రం భద్రాచలం పుణ్య స్నాన ఘట్టాల వద్ద 11వ తేదీ ఆదివారం సాయంత్రం5.00 గంటల నుండి 6 గం.30 నిమిషముల వరకు పవిత్ర పుణ్య గోదావరి నదీహారతి జరుగుతున్నది.అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని, రామానుగ్రహంతో గోదావరి మాత శుభాశీస్సులు పొందగలరు. పంచభూతాలలోని అత్యంత ప్రాధాన్య మైన దైన మంచినీరు అత్యవసరమైనదిగా గుర్తించి నీటిని ఆరాధించాల్సిన అవసరం ప్రజలపై ఉన్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ గారి చొరవతో ప్రతి వారం నిర్వహిస్తున్న గోదావరి హారతి భద్రాచలం గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతోందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ మహత్కార్యంలో అధిక సంఖ్యలో భక్తులుపాల్గొని జయప్రదం చేయగలరు.



# ఆమనగల్లును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం

తెలుగు వెలుగు ప్రతినిధి పి శ్రీనివాస్



ఆమనగల్లు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూసలి సత్యం అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డులో టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా చేపట్టి సిసి రోడ్డు నిర్మాణం పనులను సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎం శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులతో కలిసి గుర్రం కేశవులు, సత్యం పనులను ప్రారంభించారు. మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి ల సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధిలో ప్రగతి కాంతులు పెట్టిస్తామని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలు ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మ, ఉచిత విద్యుత్తు, మహిళా సంఘాలకు రుణాలు వంటి పథకాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని చెప్పారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కేశవులు, సత్యం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ నాయక్, పూసలి వెంకటేష్, శ్రీను, అబ్దుల్ అలీం, ఫరీద్, నాజర్, మహేష్, కుమార్ గౌడ్, నరేందర్, జంగయ్య, గణేష్, కిరణ్, వెంకటేష్, రమేష్, భాస్కర్ గౌడ్. ధనమ్మ. అనసూయ. నవనీత. కాలి సంధ్యారాణి, వెంకటమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ పాస్టర్ పిన్నింటి స్టాన్లీ కి "సేవారత్న"పురస్కారం :





తెలుగు వెలుగు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

నాంపల్లి లోని ఎన్ టీ ఆర్ తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో సామాజికంగా దైవికంగా మరియు వివిధ రంగాలలో 20 సంవత్సరాలకు పైగా విశేష కృషి చేస్తున్నందులకు గాను ప్రముఖ పాస్టర్ పిన్నింటి స్టాన్లీ ని 2026 వ సంవత్సరానికి గాను త్రోన్ ఆఫ్ గ్రేస్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ బిషప్ డా×× చింత డేవిడ్ జాన్ గారుచైర్మన్ బిషప్ డా హనోక్ ప్రభాకర్ రెడ్డి విశ్వవాణి స్టేట్ కోఆర్డినేటర్ రెవరెండ్ డా రగుయేల్ రాబర్ట్ మోస్ట్ రెవరెండ్ భాస్కర్ రెడ్డి డీన్ డా జాన్ నెల్సన్ జనరల్ సెక్రటరీ డా రాజారత్నం "సేవా రత్న " పురస్కారంతో సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పిన్నింటి సరోజనా రెడ్డి వివిధ సేవా రంగాలలో నిష్ణాతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు మరోసారి అడ్డుకున్న గిరిజన రైతులు.

తెలుగు వెలుగు పీ శ్రీనివాస్.



తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఓపెన్ మార్కెట్ ధర కేటాయించాలని రైతుల నుండి డిమాండ్ అప్పుడే మా భూములను గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు స్వచ్ఛందంగా ఇస్తామని అప్పటివరకు మాభూములను ఇచ్చే ప్రసక్తే లేదని రైతులు అధికారులకు ముఖాముఖిగా చెప్పడం జరిగింది.

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న గ్రీన్ఫీల్డ్ రేడియల్ రోడ్ అడ్డగించిన గిరిజన పేద రైతులు మాకు న్యాయం చేసిన తర్వాతనే ఫీల్డ్ సర్వే చేపట్టాలని అధికారులను అడ్డగించిన రైతులు రైతులకు మద్దతుగా సంఘీభావం తెలియజేయడానికి విచ్చేసిన బీజేపీ రాష్ట్ర నాయకుడు మాజీ జడ్పిటిసి కండె హరి ప్రసాద్. మాట్లాడుతూ...

రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ గ్రీన్ఫీల్డ్ రేడియల్ రోడ్ ఫస్ట్ ఫ్లేస్ ఇచ్చిన రేటును దృష్టిలో పెట్టుకొని రెండో దిశ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు కటాయించాలని వారితో డిమాండ్ చేయడం జరిగింది.

రైతులకు న్యాయం జరిగే విధంగా రేటును కేటాయిస్తే రైతులే వారి భూమిని స్వచ్ఛందంగా ఈయడానికి ముందుకు వస్తాం కానీ రైతులు గ్రీన్ పీల్ రోడ్ వ్యతిరేకం కాదు వారికి తగు న్యాయం జరుగుతే భూమి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు కానీ రైతులను బెబంతులకు గురిచేసి ఎంజాయ్మెంట్ సర్వే పేరుతో గందరగోళం సృష్టించి భూమి లాగాలని చూస్తే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించడం జరిగింది.

ఈ ప్రాంతంలో చేపడుతున్న రియల్ రోడ్ కి ప్రజలకు అర్థమయ్యేతుల్లో అధికారులు చెప్పి సర్వే చేపట్టాలని డీటీ విజయ్ కుమార్. మాట్లాడడం జరిగింది వారితో పాటు అసిస్టెంట్ కలెక్టర్. పాటు స్థానిక ఎమ్మార్వో.ఆర్ఐ సంపత్. వారితో మాట్లాడి రైతు సమస్యలను చెప్పడం జరిగింది.

ఈ ప్రాంతంలో జీవిస్తున్న గిరిజన పేద రైతులు మూడు పంటలు పండే భూముల పైన ఆధారపడి జీవిస్తున్నారు కనుక వాళ్లకు డిమాండ్ ముందుగాల ప్రకటించిన తర్వాతనే సర్వే చేపట్టాలి ప్రభుత్వం నుండి రావలసిన ఎన్ని రేషోలు ఇస్తున్నారో ప్రజలకు ?70 లక్షల ?80 లక్షల ముందుగా ప్రకటించిన తర్వాతనే సర్వే చేపట్టాలి కానీ గ్రామ సభను కూడా స్థానిక ప్రజలు బైకాట్ చేయడం జరిగింది.

సరే సరైన డిమాండు ప్రకటించిన తర్వాతనే సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పాండు నాయక్, పత్యా నాయక్, బోడ్యి, రవిరాథోడ్, జయపాల్, మణిపాల్, రమేష్, శివరాం, గణేష్, నాగార్జున రెడ్డి,ఇంద్రారెడ్డి, లక్ష్మరెడ్డి,వినోద్ నాయక్, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి హనుమంతరావు పుట్టినరోజు సందర్భంగా దుప్పట్ల పంపిణీ..

•ప్రజాక్షమం కోసం నిరంతరం శ్రమించే ప్రజాశ్రేయోభిలాషి మైనంపల్లి : పిట్టల నాగరాజ్

మల్కాజిగిరి 09 జనవరి, తెలుగు వెలుగు న్యూస్..

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, ప్రజాక్షమం కోసం నిరంతరం శ్రమించే ప్రజాశ్రేయోభిలాషి మైనంపల్లి హనుమంతరావు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల నాగరాజు అన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
పుట్టినరోజు వేడుకల్లో భాగంగా గురువారం అర్ధరాత్రి సికింద్రాబాద్లో చల్లని చలిలో ఒణుకుతూ సాయం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద నిరాశ్రయులకు 160 దుప్పట్లును పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావు నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలని, రానున్న రోజుల్లో ఆయనకు మంత్రి హోదా కలగాలని, కాలం ఆయనకు అనుకూలంగా ఉండాలని ఆకాంక్షంచారు. అందరూ బాగుండాలి, అందులో



నేనుండాలి అనే సంకల్పంతో మైనంపల్లి హనుమంతరావు అడుగుజాడల్లో నడుస్తామని , ప్రజలకు అందుబాటులో ఉంటామని పిట్టల నాగరాజు తెలిపారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి ఆశాభావం,

•సేవను గుర్తించాలని సీనియర్ నాయకుడు అభ్యర్థన,

తెలుగు వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం జనవరి 9:

జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వేముల రవిగౌడ్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీకి చేసిన సేవను గుర్తించి మండల అధ్యక్షనిగా ఎన్నుకోవాలని మండల పరిధిలోని కాంగ్రెస్ శ్రేణులకు మీడియా మీడియా ద్వారా శుక్రవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం నుండి ఇప్పటివరకు కాక కుటుంబ అడుగుజాడలో నడుస్తూ, కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేశానని పేర్కొన్నారు. 2006 లో వార్డు మెంబర్ గా, పార్టీ గ్రామ అధ్యక్షనిగా, సేవలు నిర్వహించి జైపూర్ మండల బీసీ సెల్ అధ్యక్షనిగా పదవిని అవరోదించానని చెప్పారు. సొంత లాభం ఆశించకుండా వ్యక్తిగత ప్రయోజనాలను దూరం పెట్టి, పార్టీ కోసం తను చేసిన సేవలను గుర్తించాలని కోరారు. తన అభ్యర్థనను మన్నించాలని కార్మిక ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ ని ప్రత్యేకంగా వేడుకున్నాడు.



## తాగిన మత్తులో పోలీసు విధులకు ఆటంకం

•ఇద్దరు వ్యక్తుల అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

చింతపల్లి జనవరి 9 తెలుగు వెలుగున్యూస్

డయల్100 విధులు నిర్వహిస్తున్న పోలీసులతో దురుసుగా ప్రవర్తించి, పోలీసు విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు వ్యక్తులను చింతపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 3వ తేదీన చింతపల్లి పరిధిలో డయల్ 100 విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో తాగిన మత్తులో వాగ్వాదానికి దిగుతూ విధులకు ఆటంకం కలిగించారు. ఈ ఘటనకు సంబంధించి దేవరకొండ మండలం రత్య తండకు చెందిన రమావత్ కోటయ్య, వద్యా గణేష్‌లపై కేసు నమోదు చేసి, శుక్రవారం అరెస్ట్ చేశారు. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి మాట్లాడుతూ, పోలీసు విధులకు ఆటంకం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు.




## తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీలు ఉద్యోగుల సంఘం, జిల్లా శాఖ 2006 టేబుల్ క్యాలెండర్ గోడపత్రిక ఆవిష్కరణ....





•జెడ్పి సీఈవో ఎన్ శోభారాణి

తెలుగు వెలుగు న్యూస్; యాదాద్రి భువనగిరి జిల్లా:

తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రీలు ఉద్యోగుల సంఘం, జిల్లా శాఖ యాదాద్రి భువనగిరి, 2026 సంవత్సరం టేబుల్ క్యాలెండర్ మరియు గోడ పత్రిక ఆవిష్కరించిన ఎన్.శోభారాణి ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్ యాదాద్రి భువనగిరి మరియు ఏపాల సత్యనారాయణ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు గార్లు... ఈ కార్యక్రమంలో శ్రీ టి.నాగిరెడ్డి డిఆర్డిఓ, శ్రీ హర్షవర్ధన్ రెడ్డి ఉప కార్యనిర్వాహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, యాదాద్రి భువనగిరి, పి.శ్రీకాంత్ రెడ్డి జిల్లా అధ్యక్షులు, ఏ. హరి శివకుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కే. రమేష్ రెడ్డి జిల్లా ట్రేజరర్, చంద్రమౌళి జిల్లా గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వరుసగా జి. జ్ఞాన ప్రకాష్ రెడ్డి, పి.రమేష్, ఆర్. ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ ఇలియాస్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు పర్యవేక్షకులు వరుసగా ఇన్నారెడ్డి, హరిత దేవి, సుధాకర చారి వివిధ మండలాల నుంచి వచ్చిన మినిస్టీరియల్ ఉద్యోగులు, నాలుగో తరగతి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్. శోభారాణి ముఖ్య కార్యనిర్వాహణ అధికారి మాట్లాడుతూ అందరూ ఉద్యోగులు సమిష్టిగా కృషిచేసి గ్రామపంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు.

# ఫర్వాలేదనిపించుకున్న రాజా సాహెబ్



బాహుబలి తర్వాత లార్జర్ దేన్ లైఫ్ తరహా సినిమాలతోనే ప్రయాణం చేస్తున్నారు ప్రభాస్. ఫ్యాన్స్ ఆయనను వింటేజ్ డార్లింగ్ లుక్ లో చూసి చాలా కాలమైయింది. ఆ లోటుని భర్తీ చేసే సినిమా 'రాజాసాబ్' అని స్వయంగా డైరెక్టర్ మారుతి చెప్పడం, కెరీర్ లో తొలిసారి ప్రభాస్ ఒక హారర్ ఫాంటసీ స్జబెక్ట్ ని ఎంచుకోవడం, ప్రచార చిత్రాలు ఆసక్తిని రేపడం, సంక్రాంతి రేసులో తొలి సినిమాగా రావడంతో మంచి హైప్, అంచనాలు ఏర్పడాయి. రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)కు అమ్మానాన్న అన్నీ నాయనమ్మ గంగాదేవి(జరీనా వహాబ్)నే. గంగాదేవికి అల్జీమర్స్. ప్రతి విషయాన్ని మర్చిపోతుంటుంది. కాకపోతే ఎప్పుడో తనని విడిచిపెట్టి వెళ్ళిపోయిన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం గుర్తుపెట్టుకుంటుంది. తాత కనకారాజు కోసం వెదుకుతున్న రాజుకు కొన్ని సంచలన నిజాలు తెలుస్తాయి. నర్సాపూర్ అడవిలోని ఓ రాజమహల్ వున్నాడనే సంగతి తెలుసుకుంటాడు. ఆ రాజమహల్ అడుగుపెట్టిన రాజుకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి ? కనకరాజు గురించి ఎలాంటి నిజాలు తెలుసుకున్నాడు? అసలు గంగాదేవి గతం ఏమిటి? కనకరాజు గంగాదేవిని ఎందుకు వదిలివెళ్ళిపోయాడు? తన లక్ష్యం ఏమిటి? నాయనమ్మ కోసం రాజు ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ. నాయనమ్మకి జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న మనవడి కథ ఇది. ఒక హారర్ ఫాంటసీ సరిపడే ముడిసరకు ఈ కథలో పుష్కలంగా వుంది. హిప్నాటిజంతో పాటు తాంత్రిక విద్యలు తెలిసిన విలన్ ని తన మనోబలంతో హీరో ఎలా జయించాడనే పాయింట్ బలమైనదే. కాకపోతే ఇందులో సంఘర్షణ, సన్నివేశాలు, కథనం అల్లిన తీరు ఇంకా ప్రభావవంతంగా ఉండాల్సింది. సత్య పాత్ర రాజ్ మహాల్ ప్రవేశం, అక్కడ జరిగిరే సన్నివేశాలు థ్రిల్లింగ్ ఫీలింగ్ కలిగిస్తూ సినిమా కథ మొదలౌతుంది. ఈ సీక్వెన్స్ రాజాసాబ్ పై అంచనాలు పెంచుతుంది. రాజు పాత్రలో ప్రభాస్ ఎంట్రీ ఆ తర్వాత వచ్చే పాట వింటేజ్ డార్లింగ్ ని గుర్తు చేస్తుంది. తర్వాత తాతని వెదికే క్రమంలో వచ్చే సన్నివేశాలు సాదాసీదాగా సాగుతాయి. హీరోయిన్స్ ట్రాక్స్ సరిగ్గా వర్క్ అవుట్ కాలేదు. రాజు పాత్ర మహాల్ లోకి ఎంట్రీ ఇస్తేనే అసలు కథ మొదలౌతుంది. కాకపోతే ఆ ఘట్టానికి రావడానికి ఇంటర్వెల్ వరకూ ఎదురుచూసేలా చేశారు. దీంతో అప్పటివరకూ సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది.కనకరాజు పాత్రలో సంజయ్ దత్ చేసే హిప్నటిజం ఆడియన్స్ కి ఇంకా బలంగా రిజిస్టర్ చేయాల్సింది. బోమన్ ఇరానీ పాత్ర వచ్చే వరకూ చాలా విషయాలు కన్ఫ్యూజన్ లోనే వుంటాయి. అలాగే ఆ మహల్ ప్రవేశించిన పాత్రలు పెద్ద సవాళ్లు ఎదురుకావు. కామెడీ కూడా సరిగ్గా వర్క్ అవుట్ కాలేదు. దీంతో ఆడియన్స్ కి జరుగుతున్న సంఘటనలపై ఆసక్తి తగ్గుతుంది. కాకపోతే ప్రీక్లైమాక్స్ క్లైమాక్స్ సినిమాకి ఆయువు పట్టుగా నిలిచాయి. ఆ సన్నివేశాలు ఉత్కంఠభరితంగా తీర్చిదిద్దారు. ప్రభాస్ మళ్ళీ వింటేజ్ లుక్ లో చూడటం ఆయన ఫ్యాన్స్ ని ఖుషి చేస్తుంది. చాలా కాలం తర్వాత ఫన్ బాడీ లాంగ్వేజ్, ÷ట్స్, డ్యాన్సులు.. ఇలా కలర్ ఫుల్ అవతార్ లో కనిపించారు. సంజయ్ దత్ పర్సనాలిటీ ఆ క్యారెక్టర్ కి ప్లస్ అయ్యింది. కాకపోతే ఆ పాత్రని ఇంకా బలంగా రాయాల్సింది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ తెరపై అందంగా కనిపించారు. అయితే ఆ పాత్రలు కథలో మిళితం కాలేదు. జరీనా వాహెబ్ తన అనుభవం చూపించారు. వీటీవీ గణెశిష్, సప్తగిరి, ప్రభాస్ శ్రీను, సత్య.. అక్కడక్కడ నవ్వించారు.



# యామి... నయీా నవేలి?

'హక్'లో న్యాయం కోసం పోరాటం చేసే మహిళగా ఇటీవలే తెరపై కనిపించి తన నటనకు విమర్శకుల ప్రశంసలు అందుకుంది బాలీవుడ్ కథనాయిక యామీ గౌతమ్. ఇప్పుడామె హారర్ చిత్రంతో ప్రేక్షకుల్ని పరుగులు పెట్టించడానికి సిద్ధమవుతోంది. దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ నిర్మిస్తున్న 'నయీా నవేలి' అనే చిత్రంలో యామి ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు నెట్టింట్లో వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. బాలాజీ మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ ఫిబ్రవరిలో మొదలు కానున్నట్లు సమాచారం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, చిత్రబృందం మిగిలిన నటీనటుల్ని ఎంపిక చేసే పనిలో పడిందని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఈ చిత్రాన్ని భారతీయ జానపదాలు, పురాణాల ఆధారంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది.

# జన నాయగన్' సినిమాకు ఊరట




సెన్సార్ సర్టిఫజకెట్ ఇవ్వాలని మద్రాస్ హైకోర్టు ఆదేశం

విజయ్ కథానాయకుడిగా నటించిన 'జన నాయగన్' సినిమాకు ఊరట లభించింది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు మద్రాసు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు శు క్రవారం తీర్పు వెలువరించింది. గత డిసెంబరులో సెన్సార్ కోసం జన నాయగన్ సినిమాను పంపగా అభ్యంతరకర మైన సన్నివేశాలు తొలగించాలని, కొన్ని సంభాషణలు మ్యూట్ చేయాలని సూచించినట్లు సమాచారం. ఆ మేరకు మార్పులు చేసిన నిర్మాణ సంస్థ మళ్లీ సెన్సార్‌కు పంపగా బోర్డు నుంచి స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో కేవీఎన్ ప్రొడక్షన్ తరఫున మద్రాసు హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలైంది. తొలుత యూ/ఏ సర్టిఫికేషన్‌కు సిఫార్సు చేసిన సెన్సార్ బోర్డు.. ఆ తర్వాత సినిమాను రివ్యూ కమిటీకి పంపిందని నిర్మాణ సంస్థ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై వాదనలు విన్న హైకోర్టు బుధవారం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదా పడింది. తాజాగా ఈ అంశంపై హైకోర్టు సింగిల్ జడ్జి శుక్రవారం తీర్పు వెలువరించారు. సినిమాకు సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత మళ్లీ రివ్యూ కమిటీకి పంపాల్సిన అవసరం ఏంటని న్యాయమూర్తి ప్రశ్నించారు. ముందుగా ఇస్తామన్న యూ/ఏ సర్టిఫికెట్ తక్షణమే ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. సింగిల్ జడ్జి తీర్పుపై సెన్సార్ బోర్డు అప్పీల్ చేసింది. మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం ముందు అత్యవసర విచారణ కోసం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే, తాజా తీర్పుతో 'జననాయగన్' విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ క్రమంలోనే సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోన్నట్లు సమాచారం.

# ఆస్కార్ రేసులో ఇండియన్ ఫిలిమ్స్

## ముందున్న కాంతారా, మహావతార్ నరసింహ







సినీ ఇండస్ట్రీలో ప్రతిష్టాత్మకంగా భావించే 98వ ఆస్కార్ అవార్డుల సందడి మొదలైంది. అంతర్జాతీయ వేదికపై అప్పుడే మొదలైంది. తాజాగా అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ విడుదల చేసిన 'రిమైండర్ లిస్ట్'లో భారత్ నుండి ఏకంగా నాలుగు చిత్రాలు చోటు దక్కించుకుని సంచలనం సృష్టించాయి. మొత్తం 201 చిత్రాలతో కూడిన ఈ జాబితాలో నిలిచిన సినిమాలు 'ఉత్తమ చిత్రం' కేటగిరీలో పోటీ పడేందుకు అర్హత సాధించాయి. ఇందులో రిషబ్ శెట్టి దర్శకత్వంలో వచ్చిన కన్నడ బ్లాక్ బస్టర్ 'కాంతార: ఎ లెజెండ్ చాప్టర్ 1' గ్లోబల్ స్థాయిలో తన పట్టు నిలుపుకోగా, అనుపమ్ ఖేర్ దర్శకత్వం వహించిన హిందీ చిత్రం 'తన్వి ది గ్రేట్' ఆస్కార్ రేసులో నిలిచి అందరినీ షాక్‌కి గురిచేసింది. ఇక వీటితో పాటు భారతీయ పురాణ నేపథ్యంలో వచ్చిన బహుభాషా యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహ', నూతన దర్శకుడు అభిషన్ జీవింత్ తెరకెక్కించిన తమిళ చిత్రం 'టూరిస్ట్ ఫ్యామిలీ' కూడా ఈ అర్హత జాబితాలో చోటు దక్కించుకున్నాయి. రాధికా ఆప్టే నటించిన 'సిస్టర్ మిడ్‌నైట్' సైతం ఈ పోటీలో ఉండటం విశేషం. మరోవైపు భారత్ నుంచి అధికారికంగా పంపబడిన నీరజ్ ఘైవాన్ చిత్రం 'హోమ్‌బౌండ్' ఇప్పటికే 'ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్' కేటగిరీలో టాప్-15 షార్ట్‌లిస్ట్‌లో నిలిచి భారీ ఆశలు రేకెత్తిస్తోంది. ఆస్కార్ నిబంధనల ప్రకారం.. ఈ చిత్రాలన్నీ 2025లో అమెరికాలోని ప్రధాన మెట్రోపాలిటన్ ఏరియాల్లో కనీసం ఏడు రోజులు థియేటర్లలో ప్రదర్శితమై ఉండటంతో పాటు ఆస్కార్ అకాడమీ సూచించిన 'ఇన్‌క్లూజన్ స్టాండర్డ్స్' ప్రమాణాలను విజయవంతంగా పూర్తిచేశాయి. అయితే ఈ జాబితాలో ఉన్నంత మాత్రాన నామినేషన్ దక్కినట్లు కాదని, అకాడమీ సభ్యుల రహస్య ఓటింగ్ ప్రక్రియ తర్వాతే అసలు విజేతలు ఎవరో తెలుస్తుందని గుర్తుంచుకోవాలని సినీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ఈ ఉత్కంఠకు తెరదించుతూ 2026 జనవరి 22న తుది నామినేషన్ల జాబితాను అకాడమీ ప్రకటించనుంది. ఇక ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూసే 98వ ఆస్కార్ అవార్డుల ప్రధానోత్సవ వేడుక మార్చి 15న లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్లో వైభవంగా జరగనుంది.



# ప్రెగ్నెన్సీ రూమర్స్.. స్పందించిన నటి

ఇటీవల తన సోషల్ మీడియాలో అవికా గోర్ పెట్టిన పోస్ట్ చర్చనీయాంశమైంది. 'కొత్త ప్రారంభం' అనే క్యాప్షన్ పెట్టడంతో అవికా తల్లి కానుందని.. అలా హింట్ ఇచ్చారని ప్రచారం మొదలైంది. తాజాగా ఆ వార్తలను ఆమె ఖండిస్తూ.. అవి రూమర్స్ అని కొట్టిపారేశారు. "నేను తల్లి కాబోతున్నానంటూ ప్రచారమవుతోన్న వార్తల్లో నిజం లేదు. పూర్తిగా అవాస్తవమైన వాటిని ఎందుకు షేర్ చేస్తున్నారు. అభిమానులు ఏ విషయంలోనైనా త్వరగా ఓ అంచనాకు వచ్చేస్తున్నారు" అని అన్నారు. కానీ, నిజంగానే ఓ పెద్ద శుభవార్త ఉందని.. త్వరలోనే దాని గురించి వెల్లడిస్తానని అవికా చెప్పారు. దీంతో ఆమె కొత్త సినిమాపై అప్‌డేట్ షేర్ చేస్తారని నెటిజన్లు భావిస్తున్నారు. 'ఉయ్యాలా జంపాలా'తో హీరోయిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన అవికా తొలి ప్రయత్నంలోనే విజయం అందుకున్నారు. తర్వాత, 'సినిమా చూపిస్త మావ', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'రాజుగారి గది 3' తదితర చిత్రాలతో ఆకట్టుకున్నారు. గతేడాది సెప్టెంబర్ 30న తన ప్రియుడు మిళింద్ చద్వానీని వివాహమాడారు.

# శివకార్తికేయన్ పరాశక్తి నేడు విడుదల




శివకార్తికేయన్ హీరోగా, సుధా కొంగర దర్శకత్వంలో రూపుదిద్దుకున్న భారీ బడ్జెట్ చిత్రం 'పరాశక్తి' ఎట్టకేలకు సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు తాజాగా సర్టిఫికేట్‌ను జారీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ సినిమా 1960ల నాటి హిందీ వ్యతిరేక ఉద్యమ నేపథ్యం ఉన్నందున, తొలుత సెన్సార్ బోర్డు 23 కట్స్ సూచించినప్పటికీ, రివైజింగ్ కమిటీ పరిశీలన తర్వాత కొన్ని మార్పులతో క్లియరెన్స్ లభించింది. సుమారు 162 నిమిషాల నిడివి ఉన్న ఈ పీరియాడిక్ పొలిటికల్ డ్రామాలో శివకార్తికేయన్ కాలేజీ విద్యార్థిగా కనిపించనున్నారు. ఈ సినిమా తమిళ వెర్షన్ సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అయితే తెలుగులో సంక్రాంతి సినిమాల రద్దీ మరియు థియేటర్ల లభ్యత తక్కువగా ఉన్న కారణంగా, తెలుగు వెర్షన్ విడుదలను జనవరి 23కి వాయిదా వేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో జయం రవి, అథర్వ మురళి కీలక పాత్రలు పోషించారు. సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్‌కు ఇది 100వ సినిమా కావడం విశేషం.

# యాక్షన్ మోడల్‌లో సమంత సూపర్బ్



చూస్తా ఉండండి.. మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది..' అంటూనే ఫుల్ యాక్షన్ మోడ్‌లో అదరగొడుతున్నారు సమంత. ఆమె ప్రధానపాత్రలో నందిని రెడ్డి తెరకెక్కిస్తోన్న చిత్రం 'మా ఇంటి బంగారం'. తాజాగా ఈ సినిమా టీజర్ ట్రైలర్‌ను విడుదల చేశారు. సమంత అమాయకంగా కనిపిస్తూనే యాక్షన్ సన్నివేశాల్లో తనదైన శైలిలో నటించారు. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందుతున్నట్లు ఈ వీడియో ఆధారంగా తెలుస్తోంది. ఇందులో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలకపాత్రలో నటిస్తున్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456